జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి శనివారం 13 జూన్ 2026 సంపుటి : 16 సంచిక : 321 పేజీలు : 8 వెల : 1/- RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం అధిక జ్యేష్ఠ మాసం గ్రీష్మ ఋతువు ఉత్తరాయణం ప్రదోష వ్రతం సూర్యోదయం : 5.26, సూర్యాస్తమయం 6.29, చంద్రోదయం చంద్రాస్తమయం 4.16-4.43 బహుళ ద్వాదశి సా. 2.00 వరకు తదుపరి త్రయోదశి నక్షత్రం యోగం అతిగండ రా. 12.22 వరకు తదుపరి సుకర్మ భరణి రా. 4.35 వరకు తదుపరి ధృతి కృతిక సా.4.11 వరకు తదుపరి వణజీ రా.2.00 వరకు తదుపరి శకుని

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

### తెలంగాణ దేశంలోని ప్రముఖ లాజిస్టిక్స్ హబ్‌లలో

## ఒకటిగా అవతరించే స్థితిలో ఉంది

### సరఫరా డిమాండ్ మధ్య అత్యల్ప దూరమే లాజిస్టిక్స్: మంత్రి




**శేరిలింగంపల్లి,జూన్ 12 (ప్రజాజ్యోతి):** వ్యూహాత్మక మౌలిక వసతుల అభివృద్ధి, ప్రగతిశీల విధానాలు, భవిష్యత్ దృష్టితో తెలంగాణ దేశంలోని అత్యంత ఆశాజనకమైన లాజిస్టిక్స్ కేంద్రాలలో ఒకటిగా వేగంగా ఎదుగుతోందని తెలంగాణ ప్రభుత్వ సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ ఢ కమ్యూనికేషన్స్, పరిశ్రమలు ఢ వాణిజ్యం,శాసన వ్యవహారాల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు అన్నారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసిసి నోవోటెల్‌లో ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ లాజిస్టిక్స్ కమిటీ శు క్రవారం నిర్వహించిన ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ షిప్పింగ్ అండ్ లాజిస్టిక్స్ 2026 ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు.ప్రారంభోపన్యాసంలో మంత్రి మాట్లాడుతూ... లాజిస్టిక్స్ అనేది కేవలం వస్తువుల రవాణా మాత్రమే కాదని, తయారీదారులను మార్కెట్లతో, రైతులను వినియోగదారులతో,వ్యాపారాలను అవకాశాలతో,దేశాలను ప్రపంచంతో అనుసంధానించే

- మిగతా2లో

## కేటీఆర్‌ని నందినగర్ నివాసంలో కలిసిన చిర్రా రవీందర్ యాదవ్

విదేశీ పర్యటన విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన రవీందర్ యాదవ్

శేరిలింగంపల్లి నియోజకవర్గ రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతంపై చర్చ.

సభ్యత్వ నమోదు కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని నిర్ణయం.

కేసీఆర్ ఆశయాల సాధనకు కట్టుబడి పనిచేస్తామని రవిందర్ యాదవ్ స్పష్టం.

**శేరిలింగంపల్లి, జూన్ 12 (ప్రజాజ్యోతి):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని నందినగర్‌లోని వారి నివాసంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారుడు చిర్రా రవీందర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల విదేశీ పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన కేటీఆర్ కి రవీందర్ యాదవ్ శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పార్టీ బలోపేతం, సభ్యత్వ నమోదు కార్యక్రమాలు,ప్రజా సమస్యలపై పార్టీ చేపట్టాల్సిన కార్యాచరణ, రాబోయే రాజకీయ పరిణామాలపై చర్చించినట్లు తెలిపారు.కేసీఆర్ ఆశయాల సాధన కోసం, కేటీఆర్ నాయకత్వంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి కార్యకర్తలంతా సమిష్టిగా పనిచేయాలని రవీందర్ యాదవ్ పేర్కొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులతో సమీక్ష సమావేశం

. సత్వర చర్యలు తీసుకోకపోతే ధర్నాకు వెనుకాడను: ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**బోయినపల్లి, జూన్ 12. (ప్రజా జ్యోతి):**






కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో ఓల్డ్ బోయిన్‌పల్లి వార్డు కార్యాలయంలో డీసీ డాకు నాయక్, మాజీ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దశీ నరసింహ యాదవ్, వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లోని కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వీకరించి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ, కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని మూడు భాగాలుగా విభజిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.కొన్ని ప్రాంతాలను మల్కాజ్‌గిరి జోన్‌లో విలీనం చేయడం వల్ల అధికారుల మధ్య సమన్వయ లోపం ఏర్పడి అభివృద్ధి పనులు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు.సమావేశంలో కోయబస్తీలో నీటి బోరు పనిచేయకపోవడం, విటల్ ఎన్‌క్లేవ్‌లో డ్రైనేజీ సమస్య, హష్మత్‌పేట్ స్మశానవాటిక అభివృద్ధి, వీధిలైట్లు, నీటి పైపులైన్లు, తక్కువ నీటి ఒత్తిడి వంటి సమస్యలను కాలనీ అసోసియేషన్ సభ్యులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. లేనిపక్షంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడానికి కూడా వెనుకాడబోనని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి హరినాథ్, మాజీ కౌన్సిలర్ మక్కల నర్సింగరావు, బోయినపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ జి. నరేందర్ గౌడ్, రిటైల్ కూరగాయల మార్కెట్ చైర్మన్ మక్కాల సత్యనారాయణ, సీనియర్ నాయకులు కర్రె జంగయ్య, బుర్రి యాదగిరి, సీహెచ్ పోచయ్య, బలవంత్ రెడ్డి, బాలరాజు, కుమ్మరి బాలరాజ్, ఐలేష్, పిట్ల రాజు, మట్టి శ్రీనివాస్, రాజు గౌడ్, మహిళా అధ్యక్షురాలు లలిత గౌడ్, మహిళా నాయకులు ఉదయ్ రాణి, సరోజ, లావణ్యతో పాటు కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది



**విద్యార్థుల బాగా చదవి రైతులకి సేవలందించాలి**

**--రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్ లోని పిజెటిఎయు 62వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు**

**పాల్గొన్న జస్టిస్ సుదర్శన్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్, జూన్ 12 (ప్రజా జ్యోతి)** యూనివర్సిటీని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం 62వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను యూనివర్సిటీ ఆడిటోరియంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జస్టిస్ సుదర్శన్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అగ్రికల్చర్ యూనివర్సిటీ మొదలైనప్పటినుండి ఎన్నో విజయాలు సాధించిందని విద్యార్థులు మంచిగా చదువుకొని రైతులకు సేవ చేసేందుకు బయటికి వస్తున్నారన్నారు. యూనివర్సిటీ ని మరింత అభివృద్ధి చేసుకుంటూ కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. రాజకీయాల విషయానికొస్తే పెద్దలు అరుణ కుమార్ చెప్పిన మాటలు చాలా అద్భుతంగా ఉన్నాయని ఆనాటి రాజకీయాలు వేరు ఈనాటి రాజకీయాలు వేరు అన్ని ఎంతోమంది చదువుకొని ఐపీఎస్, ఐఏఎస్ అవుతున్నారని, దేశ రాజకీయాల్లో యువత ముందుకు రావాలని దేశ అభివృద్ధికి యువత పాటుపడాలని అన్నారు. నేను నియోజకవర్గంలో నాలుగు సార్లు గెలవడం జరిగిందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో రెండుసార్లు గెలవడంతో టిడిపి నుండి ఒక్కనే ఎమ్మెల్యేగా ఉండడంతో రాజశేఖర్ హయంలో నన్ను పిలిచి నాతో పని చేయాలని అడిగాడని నేను చంద్రబాబు నాయుడును వదిలి రాలేనని చెప్పడం జరిగిందని. అయినా వైయస్ రాజశేఖర్ రెడ్డి నాతో మాట్లాడుతూ నీకు ఏ అవసరమైనా నా వద్దకు వచ్చి పని చేసుకోవాలని సూచించడం జరిగిందన్నారు. కావున అప్పటి ఇప్పటి రాజకీయాలకి చాలా తేడా ఉందన్నారు.యువత ఆలోచించుకొని ముందుకు వెళ్లాలని సూచించారు.





# అట్టహాసంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ఆటపాటలతో ఉత్సాహం గడిపిన పూర్వ విద్యార్థులు**



**రాజేంద్రనగర్, జూన్ 12 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల పరిధిలోని నర్కూడ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశలలో 2005-2006 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు శుక్రవారం శంషాబాద్ మండల పరిధిలోని సుల్తాన్ పల్లి లో బ్యూటీ గ్రీన్ రిసార్ట్ లో 20 సంవత్సరాల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగ, ఉపాధి, వ్యాపార, ఎక్కడెక్కడో స్థిరపరిడ వారంతా ఒకచోట కలుసుకున్నారు. కుటుంబ యోగాక్షేమాలు అడిగి తెలుసుకుని తరగతి గదుల్లో గత మధుర స్మృతులను గుర్తుచేసుకొని ఆటపాటలతో ఆనందంగా గడిపారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి ఆశీర్వచనలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

# పార్క్ కబ్జాలకు జోనల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన కసిరెడ్డి భాస్కర్ రెడ్డి

**శేరిలింగంపల్లి,జూన్ 12 (ప్రజాజ్యోతి):** దీప్తిశ్రీనగర్ కాలనీ పార్కు కబ్జాపై జోనల్ కమీషనర్, శేరిలింగంపల్లి,డిప్యూటీ కమీషనర్, మియాపూర్ లకు ఫిర్యాదు చేసిన జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి,ప్రధాన కార్యదర్శి నాగం రాజశేఖర్ సెల్ఫ్ డిక్లరేషన్ కాలనీ అధ్యక్షుడు అసోసియేషన్ పేరుతో చేస్తున్న కబ్జాలు,అక్రమ వ్యాపారాలు చేస్తున్న విధానం పై చర్యలు తీసుకొని,నిరోధించాలని వారు జోనల్ కమీషనర్ డిప్యూటీ కమీషనర్ లను కోరారు. దర్యాప్తుకు జనం కోసం డిమాండ్ కాలనీ పార్కులో చిరువ్యాపారులతో పాటు పార్కు చుట్టూ బోర్డులు పెట్టించి అసోసియేషన్ పేరుతో వేలాది రూపాయలు వసూలు చేయడం పై దర్యాప్తు జరిపించి,చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని జనం కోసం అధ్యక్షులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి డిమాండ్ చేస్తున్నది.



# యువతలో క్రీడా స్ఫూర్తిని నింపడమే లక్ష్యం

**-----అలియాబాద్ మున్సిపల్ ఛైర్పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి**





**శామీర్ పేట్, జూన్ 12,(ప్రజాజ్యోతి)** యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు, వారిని క్రీడల వైపు ప్రోత్సహించేందుకు క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు అలియాబాద్ మున్సిపాలిటీ ఛైర్పర్సన్ కంఠం శిరీష కృష్ణా రెడ్డి అన్నారు. శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అలియాబాద్ మున్సిపాలిటీలోని సిర్వి క్రికెట్ మైదానంలో కెకెఆర్ క్రికెట్ టోర్నమెంట్ ను ఆమె ప్రారంభించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ లో మున్సిపాలిటీ పరిధిలోని 20వార్డులలో యువత కు క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ టోర్నమెంట్ లో 30టీమ్ లు పాల్గొంటున్నట్లు, మొదటి బహుమతిగా గెలుపొందిన జట్టు కు ట్రోపి తో పాటు ప్రైజ్ మని 20వేల రూపాయలు, రన్నరప్ టీమ్ కు 10వేల రూపాయలు అందజేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలని, క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదగాలన్నదే తమ ఆకాంక్ష అని తెలిపారు. ఈ ప్రోత్సాహంతో తాము క్రీడల్లో మరింత ఉత్సాహంగా రాణిస్తామని పలువురు యువకులు ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో స్థానిక కౌన్సిలర్ లు సామల జస్వంత్ రెడ్డి, ముద్దం సుధాకర్ రెడ్డి క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ నిర్మాణమే మోదీ ప్రభుత్వ లక్ష్యం

- తెలంగాణ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు తొండ రవి
- మోదీ సుపరిపాలనపై ఆత్మనిర్భర్ మండల్ సమావేశం




**చేవెళ్ల, జూన్ 12 (ప్రజా జ్యోతి):** ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం 12 ఏళ్ల పాలనలో దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసిందని తెలంగాణ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు తొండ రవి అన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణమే మోదీ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వ సుపరిపాలన, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్దేశంతో బీజేపీ రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి అశోక్ ఆధ్వర్యంలో ఆత్మనిర్భర్ మండల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు తొండ రవి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం గత 12 ఏళ్లలో పేదల సంక్షేమం, మౌలిక వసతుల కల్పన, డిజిటల్ విప్లవం, జాతీయ భద్రత, ఆర్థిక అభివృద్ధి రంగాల్లో అనేక కీలక నిర్ణయాలు తీసుకుందని తెలిపారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచంలో శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతూ అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోందన్నారు. “జన్ విశ్వాస్.. జన్ వికాస్.. జన్ కళ్యాణ్” స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని చెప్పారు. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యంతో దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు పలు సంస్కరణలు చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎన్ఎల్ బోర్డు మెంబర్ సామ మాణిక్య రెడ్డి, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ శర్వలింగం, జిల్లా సీనియర్ నాయకులు కుంచం శ్రీనివాస్, గోటూరి శంకర్ గౌడ్, నరేష్, చాకలి శ్రీనివాస్, ఇంద్రసేనారెడ్డి, బండారి చంద్రశేఖర్ రెడ్డి, గాజులగూడెం శ్రీనివాస్ రెడ్డి, వడ్డే గణేష్, మహేశ్వర్ రెడ్డి, జై సింహా రెడ్డి, అల్లాడ అభిషేక్ రెడ్డి, మధుకర్ రెడ్డి, పాగ వెంకటేష్, రఘువర్ధన్ రెడ్డి, అదిరే శ్రీశైలం, వడ్ల అక్షయ్, కరుణాకర్ గౌడ్, సామకృష్ణారెడ్డి, రవి, మధుమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చైన్ స్నాచర్ అరెస్ట్

- మేడ్చల్ నేర విభాగం పోలీసుల పనితీరు భేష్
- ఏసిపి శంకర్ రెడ్డి




**మేడ్చల్, జూన్ 12 (ప్రజాజ్యోతి):** గత నేత 29న మేడ్చల్ పోలీస్ స్టేషన్లో నమోదైన చైన్ స్నాచింగ్ కేసును మేడ్చల్ నేర విభాగం పోలీసులు చేదించారు. మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ ప్రైవేట్ పరిశ్రమలో పాతూరి శుభారాణి అనే మహిళ పని చేసుకుని ఇంటికి వెళ్తుండగా అత్వెల్లి కల్వర్టు వద్ద బైక్ పై వచ్చిన ఇద్దరు దొంగలు ఆమె మెడలో నుంచి మంగళ సూత్రాన్ని దొంగిలించి పరారయ్యారు. బాధితురాలి ఫిర్యాదుతో మే నెల 29న మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తును ప్రారంభించారు. ఈ కేసు విషయంలో మేడ్చల్ ఏసిపి శంకర్ రెడ్డి శుక్రవారం మీడియాకు వివరాలు వెల్లడించారు. బాధితురాలు పాతూరి శు భరాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్. కోటిరెడ్డి పర్యవేక్షణలో మేడ్చల్ నేరవిభాగం పోలీసులతోపాటు, సిపిఎస్ పోలీసులు సుమారు 120 సీసీ కెమెరాలను జల్లెడ పట్టి దొంగల కదలికలను గుర్తించడమే కాకుండా పలు సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు సమయంలో, పోలీసుల బృందం కర్ణాటకలోని బీదర్, జమిస్తాన్‌పూర్ గ్రామం అలాగే మహారాష్ట్రలోని హింగోలిలో రెక్కీ నిర్వహించిందని శంకర్ రెడ్డి వివరించారు. ముమ్మర దర్యాప్తు తర్వాత మెడ్చల్ క్రైమ్ బృందం అలగే సిసిఎస్ కుత్బుల్లాపూర్ జోన్ బృందం జవహర్ నగర్‌లో నిందితులను విజయవంతంగా పట్టుకున్నారన్నారు. ఇద్దరు నిందితుల్లో ఏ 1 శంషార్ సింగ్ పరారీలో ఉన్నాడని, ఏ 2 రూప్సింగ్ చతుర్ సింగ్ తాక్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు చెప్పారు. అరెస్టు చేసిన నిందితుడి వద్ద నుండి రోల్డ్ గోల్డ్ చైన్, స్ప్లెండర్ బైక్ తోపాటు ఒక మొబైల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నామని ఏసిపి శంకర్ రెడ్డి వెల్లడించారు. కేసును చేదించడంలో ప్రతిభ కనబరిచిన మేడ్చల్ సీఐ సత్యనారాయణ, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ కిరణ్, నేర విభాగం పోలీసులు అలాగే సిసిఎస్ పోలీసులకు తగిన రివార్డులు ప్రదానం చేస్తామని ఎసిపి శంకర్ రెడ్డి చెప్పారు.

# శేరిలింగంపల్లి జోన్ వాటర్ లాగింగ్ పాయింట్లు మల్కాం చెరువు తనిఖీ

- జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్

**శేరిలింగంపల్లి,జూన్ 12 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని వాటర్ లాగింగ్ పాయింట్లు, మల్కాం చెరువును జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్,ఉప కమిషనర్, ఇంజనీరింగ్,హైడ్రా,సాగునీటి శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులు ప్రస్తుత క్షేత్రస్థాయి పరిస్థితులు, డ్రైనేజీ ప్రవాహ మార్గాలను క్షుణ్ణంగా పరిశీలించారు.వర్షాకాలంలో తుఫాను నీటి నిల్వ సమస్య తలెత్తకుండా తీసుకోవాల్సిన నివారణ చర్యలపై చర్చించారు.వాటర్ లాగింగ్ ప్రాంతాల్లో వెంటనే సరిదిద్దే చర్యలు చేపట్టాలని, సంబంధిత శాఖల మధ్య సమన్వయంతో పనిచేసి వరద ఉపశమన చర్యలను బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు.



# ఉత్తమ రైతుగా సోలిపురం పవన్ రెడ్డికి పురస్కారం





**యాలాల్ జూన్ 12 ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన ప్రగతిశీల రైతులకు ఉత్తమ రైతు పురస్కారాలను ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం 62వ ఆవిర్భావ దినోత్సవ వేడుక సందర్భంగా రాజేంద్రనగర్ లో ప్రధానం చేశారు. యాలాల మండలం చెన్నారం గ్రామానికి చెందిన సోలిపురం పవన్ రెడ్డి వ్యవసాయ యాంత్రీకరణ, ఆధునిక వ్యవసాయ యంత్రాల వినియోగం, వినూత్న సాగు పద్ధతుల అమలులో చేసిన విశేష కృషి సందర్భంగా ఉత్తమ రైతు పురస్కారాన్ని అందుకున్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జనయ్య, మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టి సుదర్శన్ రెడ్డి, తెలంగాణ రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. వ్యవసాయ రంగంలో చేసిన విశేష కృషిని ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు. పవన్ రెడ్డి చేస్తున్న కృషిని పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో శాస్త్రీయ పద్ధతుల్లో నూతన సాంకేతికతను వినియోగించుకొని అధునాతన పద్ధతిన వ్యవసాయం చేస్తూ అధిక దిగుబడి సాధించి మరిన్ని పురస్కారాలు అందుకోవాలని ఈ సందర్భంగా పవన్ రెడ్డిని అభినందించారు. మండల వ్యాప్తంగా పవన్ రెడ్డిని పలువురు ప్రముఖులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం



**బషీరాబాద్ జూన్ 12(ప్రజా జ్యోతి)** బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా చిన్నారి బాల్యం అమూల్యమైనది బాల కార్మికులను నిర్మూలిద్దాం మన వంతు సాయం చేద్దాం బాలలందరినీ బడికి పంపుదాం వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుదాము. జూన్ 12 ప్రతి సంవత్సరము నిర్వహించబడుతుంది బాల కార్మిక వ్యవస్థను వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన తీసుకురావడానికి ఐక్యరాజ్య సమితి, అంతర్జాతీయ కార్మిక సంస్థ సముక్త ఆధ్వర్యంలో ఈ దినోత్సవం జరుపుకుంటాము.

# ఘనంగా పెళ్లిరోజు వేడుకలు శుభాకాంక్షలు తెలిపిన బంధుమిత్రులు





**బషీరాబాద్ జూన్ 12 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం(జీవన్గి)కిష్టాపురం గ్రామానికి చెందిన తుప్పల స్వామి దాస్ బుజ్జమ్మ ప్రథమ కుమారుడు ఎలుషం-మారత దంపతులు తమ 21 వ వివాహ వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం హైదరాబాదులో వారి నివాసం నందు కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకొని బంధుమిత్రులతో కలిసి పెళ్లిరోజు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, అన్నదమ్ములు, బంధుమిత్రులు, సన్నిహితులు, దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషలతో జీవించాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు. దంపతులు తమ ఆనందాన్ని కుటుంబ సభ్యులు స్నేహితులతో పంచుకున్నారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణం లో నిర్వహించబడగా హాజరైన వారు దంపతులతో కలిసి సంబరాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు కుటుంబ సభ్యులు స్నేహితులు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆలేటి రమేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, జూన్ 12,( ప్రజా జ్యోతి ):** ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి తన వ్యక్తిగత సహాయకుడు (పీఏ) ఆలేటి రమేశ్ పుట్టిన రోజు సందర్భంగా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలేటి రమేశ్ ను అభినందిస్తూ, ప్రజా ప్రతినిధి కార్యాలయ కార్యకలాపాల్లో సమన్వయంతో, నిబద్ధతతో పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా తన బాధ్యతలను సమర్థవంతం గా నిర్వహిస్తున్నారని అన్నారు.ప్రజా సమస్యల పరిష్కారంలో నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాల అమలులో సహకరిస్తూ ఎల్లప్పుడూ సేవాభావంతో పనిచేస్తున్న రమేశ్ కృషిని ఎమ్మెల్యే ప్రశంసించారు. ఆలేటి రమేశ్ కి భవిష్యత్తులో మరిన్ని విజయాలు, మంచి ఆరోగ్యం, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు.

# నక్షా బాటల ఆక్రమణలపై ఉక్కుపాదం

**కనకమామిడి--వెంకటాపూర్ రోడ్డులో 13 అక్రమ నిర్మాణాల తొలగింపు**

**ఆక్రమణదారులపై కఠిన చర్యలు తప్పవు తహసీల్దార్ గౌతమ్ కుమార్**





**మొయినాబాద్, జూన్ 12 (ప్రజా జ్యోతి)** ప్రజల రాకపోకలకు ఉపయోగపడే పబ్లిక్ రోడ్లు, నక్షా బాటలు ప్రభుత్వ ఆస్తులని, వాటిని ఆక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మొయినాబాద్ తహసీల్దార్ కె. గౌతమ్ కుమార్ హెచ్చరించారు. కనకమామిడి నుండి వెంకటాపూర్ గ్రామానికి వెళ్లే నక్షా బాటలో అక్రమంగా నిర్మించిన ఫెన్సింగ్‌లు, ప్రీకాస్ట్ గోడలు, గదులు, కాంపౌండ్ వాల్స్ వంటి 13 నిర్మాణాలను అధికారులు శుక్రవారం కూల్చివేశారు. పంచాయతీ రాజ్ శాఖ విజ్ఞప్తి మేరకు గత నెలలో సంబంధిత భూభాగాన్ని సర్వే చేసి ఆక్రమణలను గుర్తించారు. అనంతరం బాధ్యులకు పలుమార్లు నోటీసులు జారీ చేసి స్వచ్ఛందంగా ఆక్రమణలు తొలగించుకోవాలని సూచించారు. అయినప్పటికీ స్పందించకపోవడంతో రెవెన్యూ శాఖ అధికారులు చర్యలకు దిగారు. తహసీల్దార్ గౌతమ్ కుమార్ ఆధ్వర్యంలో మూడు జేసీబీల సహాయంతో అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రభుత్వ రహదారులు, నక్షా బాటలను ఆక్రమిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని ఆయన స్పష్టం చేశారు. ప్రజా ప్రయోజనాల పరిరక్షణలో ప్రభుత్వం రాజీ పడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల గిర్దావర్ రాజేశ్, సర్వేయర్ జలజ, పంచాయతీ రాజ్ డీఈ విజయ్ కుమార్, కనకమామిడి పంచాయతీ కార్యదర్శి దేవేందర్ రెడ్డి, జీపీఓ అజీజ్, గ్రామ నాయకులు మురళీధర్ రెడ్డి, వార్డు సభ్యులు, మండల జీపీఓలు రామకృష్ణ, జానకిరామ్, భాస్కర్, గణేష్, నర్సింహా, రాజేష్, ఏఎస్ఐ వీరారెడ్డి, పోలీసు సిబ్బంది కృష్ణయ్య, రోజా, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు. అధికారులు భవిష్యత్తులో కూడా ఆక్రమణలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని వెల్లడించారు.

# అమరుల స్ఫూర్తితో.. ప్రజా సాంస్కృతికోద్యమానికి కొత్త సంకల్పం

పాట, డప్పు, నాటకాలతో కళాకారుల్లో నూతన ఉత్సాహం

అమరుల స్ఫూర్తితో ప్రారంభమై శ్రామిక గీతంతో ముగిసిన శిబిరం

సమాజ మార్పుకు కళలు, సాహిత్యం శక్తివంతమైన సాధనాలు: వక్తలు





**మొయినాబాద్ :జూన్ 12 ( ప్రజా జ్యోతి :** ప్రజల జీవితాలతో మమేకమైన కళలు, సాహిత్యం సమాజ మార్పుకు శక్తివంతమైన ఆయుధాలనే సందేశంతో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ( ఏ సి ఎఫ్ ) నిర్వహించిన రెండు రోజుల సాంస్కృతిక శిక్షణా శిబిరం విజయవంతంగా మొయినాబాద్ లోని ఓ దగ్గర ముగిసింది. జూన్ 11, 12 తేదీల్లో జరిగిన ఈ శిబిరాన్ని విమలక్క ప్రారంభించగా, తెలంగాణ--ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో కళాకారులు, సాంస్కృతిక కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజా సాంస్కృతికోద్యమ కర్తవ్యాలు, శాస్త్రీయ సోషలిజం, ఆదివాసీ కళలు--సాహిత్యం, సాంస్కృతిక ఆధిపత్య సిద్ధాంతం వంటి అంశాలపై ప్రముఖ మేధావులు, ఉద్యమకారులు లోతైన చర్చలు నిర్వహించారు. డప్పు భాస్కర్ ఆధ్వర్యంలో జరిగిన డప్పు శిక్షణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాట, నాటకం, డప్పు వంటి ప్రజా కళారూపాలను సమకాలీన ప్రజా సమస్యలతో అనుసంధానిస్తూ సాంస్కృతికోద్యమాన్ని మరింత విస్తరించాల్సిన అవసరాన్ని వక్తలు నొక్కిచెప్పారు. రెండు రోజుల పాటు జరిగిన చర్చలు, శిక్షణా తరగతులు, సాంస్కృతిక ప్రదర్శనలు కళాకారుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. ప్రజల పక్షాన నిలిచే సాంస్కృతిక శక్తుల ఐక్యత, చైతన్యం, కార్యాచరణకు ఈ శిబిరం వేదికగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు. అంతర్జాతీయ శ్రామిక గీతంతో శిబిరం ఉత్సాహభరితంగా ముగిసింది.

# ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీని అరికట్టాలి

**-పిల్లల తల్లిదండ్రులపై పెను భారం మోపడం సహించం**

**- టి. నితీష్ ధర్మతేజ ఏఐఎస్ఎఫ్ నాయకుడు**



**శేరిలింగంపల్లి,జూన్ 12 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం లో .ప్రైవేట్ పాఠశాలలు ఇష్టారాజ్యంగా ఫీజులను పెంచుతూ విద్యను వ్యాపారంగా మార్చడం అత్యంత దురదృష్టకరమని ఏఐఎస్ఎఫ్ నాయకుడు టి. నితీష్ ధర్మతేజ తీవ్రంగా ఆక్షేపించారు.ఇప్పటికే పెరిగిన ధరలు, నిరుద్యోగం, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న మధ్యతరగతి, పేద కుటుంబాలపై ప్రైవేట్ పాఠశాలల ఫీజుల భారం మరింత పెరిగిందన్నారు.ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా ప్రైవేట్ యాజమాన్యాల చేతుల్లో వదిలేయడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆయన విమర్శించారు. ఫీజుల నియంత్రణపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ప్రైవేట్ పాఠశాలలు తల్లిదండ్రులను నిలువునా దోచుకుంటున్నాయని అన్నారు.అడ్మిషన్ ఫీజులు, ట్యూషన్ ఫీజులు,బస్సు ఫీజులు, పుస్తకాలు, యూనిఫారాలు పేరుతో వేలాది రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్య హక్కు కానీ వ్యాపారం కాదని, విద్యను లాభాల కేంద్రంగా మార్చే యాజమాన్యాలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి ప్రైవేట్ పాఠశాలల ఫీజులను నియంత్రించాలని, తల్లిదండ్రుల ఫిర్యాదులను స్వీకరించి చర్యలు తీసుకోవాలని కోరారు.లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని టి. నితీష్ ధర్మతేజ హెచ్చరించారు.ప్రభుత్వ పాఠశాలలను పరిసరాలను శుభ్రపరిచి.విద్యార్థులకు మెరుగైన వాతావరణం లో చదువును బోధించాలని ఈ సందర్భంగా కోరుతున్నాం ప్రతి ఒక్క విద్యార్థి బడి బాట పట్టాలని విద్యార్థులను బడికి పంపాలని తల్లిదండ్రులను మనస్ఫూర్తిగా విజ్ఞప్తి చేస్తున్నాము.

# ప్రకృతి స్ఫూర్తితో 'నువా' డైమండ్ కలెక్షన్‌ను ఆవిష్కరించిన మలబార్ గోల్డ్



**హైదరాబాద్, జూన్ 12 (ప్రజా జ్యోతి) :** ప్రకృతి సహజ సౌందర్యాన్ని ఆధునిక డైమండ్ ఆభరణాల రూపంలో ఆవిష్కరించడమే లక్ష్యంగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తన తాజా న్యాచురల్ డైమండ్ ఆభరణాల కలెక్షన్ 'నువా' ను ఆవిష్కరించినట్లు మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి.అహమ్మద్ శుక్రవారం ఒక ప్రకటనతో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రకృతిలోని సున్నితమైన ఆకృతులు, తేనెగూళ్ల నమూనాలు, సహజ నిర్మాణాల నుంచి స్ఫూర్తి పొందిన ఈ కలెక్షన్‌ను 18, 14 క్యారెట్ల బంగారంతో రూపొందించి, న్యాచురల్ డైమండ్స్, రంగురంగుల రత్నాలు, సిరామిక్ ఎనామెలింగ్, బహువర్ణ రోడియం ఫినిష్‌లతో అలంకరించినట్లు తెలిపారు. ఈ కలెక్షన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా కరీనా కపూర్ ఖాన్ కొనసాగుతున్నారని తెలిపారు. హస్తకళా నైపుణ్యం, డిజైన్ ఆవిష్కరణ, సమకాలీన విలాసాన్ని సమన్వయం చేసిన ఈ కలెక్షన్ ఆధునిక మహిళల అభిరుచులకు అనుగుణంగా రూపొందించ బడిందని అన్నారు.

# క్రైస్తవ స్మశాన వాటికలో మెరుగైన వసతుల కోసం పరమేశ్వర్ రెడ్డి కి వినతి



**ఉప్పల్, జూన్ 12,( ప్రజా జ్యోతి ):** చిలుక నగర్ డివిజన్ పరిధిలోని క్రైస్తవ స్మశాన వాటికలో మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేయాలని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి ని కోరడం జరిగింది. చిలుక నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పరమేశ్వర్ రెడ్డి ని కలిసి స్మశాన వాటికలో నెలకొన్న సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి సానుకూలంగా స్పందించి త్వరలోనే అందుకు కావాల్సిన కార్యాచరణను చేపడుతానని హామీ ఇచ్చారు. వెంటనే సంబంధిత అధికారుల తో మాట్లాడి అవసరమైన వసతుల మెరుగుకు ప్రణాళికలు రూపొందించాలని సూచించాడు. ఈ కార్యక్రమంలో చిలుక నగర్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ నల్లవెల్లి మహేందర్ కమిటీ సభ్యులు పి కిష్టయ్య, మారపాక నాగయ్య, బలరాం, నాగేశ్వరరావు, పల్నాటి దేవిడ్ పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ దేశంలోని ప్రముఖ లాజిస్టిక్స్ హబ్‌లలో ఒకటిగా అవతరించే స్థితిలో ఉంది

-మొదటిపేజీ తరువాయి

శక్తిగా అభివర్ణించారు.ప్రతి అనుసంధానం కదలికను సృష్టిస్తుంది.ప్రతి కదలిక అవకాశాన్ని సృష్టిస్తుంది.నేడు దానినే లాజిస్టిక్స్ అని పిలుస్తున్నాం అని పేర్కొన్నారు. ప్రపంచ వాణిజ్య రంగంలో జరుగుతున్న మార్పులను ప్రస్తావిస్తూ,కేవలం సామర్థ్యం మాత్రమే సరిపోదని, స్థిరత్వం వేగం, విశ్వసనీయత, పరిస్థితులకు అనుగుణంగా మారగల సామర్థ్యం వంటి అంశాలు ఆర్థికాభివృద్ధికి,ప్రపంచ పోటీతత్వానికి కీలకమని తెలిపారు.తెలంగాణ ప్రత్యేకతలను వివరిస్తూ, రాష్ట్రానికి సముద్ర తీరం లేకపోయినా, తన భౌగోళిక స్థానాన్ని వ్యూహాత్మక ప్రయోజనంగా మార్చుకుందని చెప్పారు.దేశ జిడిపి లో తెలంగాణ దాదాపు 5 శాతం వాటా కలిగి ఉండగా, సరుకుల ఎగుమతుల్లో దేశంలో ఏడవ స్థానంలో నిలిచిందన్నారు. 2024-25లో రాష్ట్రం ?1.61 లక్షల కోట్లకు పైగా ఎగుమతులు నమోదు చేసిందని తెలిపారు. అలాగే, ఎగుమతుల సిద్ధత సూచిక 2024లో దేశవ్యాప్తంగా 8వ స్థానం, భూపరివేష్టిత రాష్ట్రాలలో 2వ స్థానాన్ని సాధించిందన్నారు.రాష్ట్ర భౌగోళిక ప్రాధాన్యత, బలమైన మల్టీమోడల్ కనెక్టివిటీ, లాజిస్టిక్స్ పాలసీ 2.0, మనోహరాబాద్‌లో ప్రతిపాదిత మెగా మల్టీమోడల్ లాజిస్టిక్స్ పార్క్, విస్తరిస్తున్న ఎయిర్ కార్గో సామర్థ్యాలు, ప్రపంచ స్థాయి నైపుణ్యాభివృద్ధి వ్యవస్థ తెలంగాణను ప్రముఖ లాజిస్టిక్స్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు దోహదపడుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ మార్కెట్లను అనుసంధానించడానికి, పరిశ్రమలకు మద్దతు ఇవ్వడానికి, భవిష్యత్ లాజిస్టిక్స్ వ్యవస్థను నిర్మించడానికి సిద్ధంగా ఉంది. తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి. తెలంగాణతో కలిసి అభివృద్ధి చెందండి అని పెట్టుబడిదారులకు పిలుపునిచ్చారు. ఎఫ్ టి సి సి ఐ అధ్యక్షుడు ఆర్. రవికుమార్ స్వాగతోపన్యాసం చేస్తూ, హైదరాబాద్ దేశంలోని ప్రముఖ హబ్-అండ్-స్పోక్ లాజిస్టిక్స్ కేంద్రంగా ఎదగడానికి అనుకూలమైన అన్ని అవకాశాలు కలిగి ఉందన్నారు. ప్రతిపాదిత మల్టీమోడల్ లాజిస్టిక్స్ పార్క్, విస్తరిస్తున్న పారిశ్రామిక వాతావరణం, సమగ్ర రవాణా వ్యవస్థలపై పెరుగుతున్న దృష్టి తెలంగాణకు దేశంలోనే అత్యుత్తమ లాజిస్టిక్స్ సామర్థ్యాన్ని అందించగలవని తెలిపారు.

# కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి

- ఎన్‌టీఏను రద్దు చేయాలి
- ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్



**చేవెళ్ల జూన్ 12(ప్రజా జ్యోతి):** జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న పరీక్షల్లో వరుసగా జరుగుతున్న అవకతవకలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని ఆయన ఆరోపించారు. పరీక్షల నిర్వహణలో విఫలమవుతున్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ)పై విద్యార్థులు, తల్లిదండ్రులు విశ్వాసం కోల్పోయారని పేర్కొన్నారు. నీట్ విధానాన్ని రద్దు చేయాలని, ఎన్‌టీఏను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వైద్య ప్రవేశ పరీక్షల నిర్వహణ బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని కోరారు. రీ-నీట్ నిర్వహించాల్సి వస్తే ఎన్‌టీఏకు కాకుండా సుప్రీంకోర్టు పర్యవేక్షణలో స్వతంత్ర సంస్థ ద్వారా నిర్వహించాలని అన్నారు. విద్యను కేంద్రీకరించే విధానాలను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని, విద్యార్థుల ప్రయోజనాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. సమస్యలు పరిష్కరించకపోతే దేశవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని బేగరి అరుణ్ కుమార్ హెచ్చరించారు.

# రాజకీయాలపై ఇంట్రెస్ట్ లేదంటూ బాంబు పేల్చిన మాజీ మంత్రి మల్లారెడ్డి

ప్రస్తుతం నడుస్తున్న రాజకీయాల్లో ఉండడం కష్టం అంటున్న మల్లారెడ్డి

రాజకీయాలకు స్వస్తి పలికి విద్యారంగంపై దృష్టి మరల్చనున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి





**శామీర్ పేట్, జూన్ 12,(ప్రజాజ్యోతి)** ప్రస్తుతం నడుస్తున్న రాజకీయాలలో తనకు పెద్దగా ఇంట్రెస్ట్ లేదని, రాజకీయాలకు దూరంగా ఉండి విద్యాసంస్థలు నడపాలని అనుకుంటున్నట్లు మాజీ కార్మిక శాఖ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం అలియాబాద్ మున్సిపాలిటీలోని లాల్ గడి మలక్ పేట్ లో ఏర్పాటు చేసిన సీఎంఆర్ పాఠశాలను మాజీ మంత్రి మల్లారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు దూరంగా ఉంటూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని అనుకుంటున్నట్లు తెలిపారు. ప్రస్తుత రాజకీయాలు చూస్తుంటే పెద్దగా ఇంట్రెస్ట్ లేదన్నారు. రాజకీయాలకు స్వస్తి పలికి విద్యారంగంపై ద్రుష్టి మరల్చినట్లు తెలిపారు. మేడ్చల్ నియోజకవర్గం ప్రజలు తనను ఎంపీ గా, రెండుసార్లు ఎమ్మెల్యే గా గెలిపించి ఆశీర్వదించారనీ, వారికి కృతజ్ఞతగా వారి పిల్లలకు తక్కువ ఫీజుతో కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే ఉద్దేశంతో నియోజకవర్గంలోని ప్రతీ మండలంలో ఒక సీఎంఆర్ పాఠశాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నాణ్యమైన విద్య ప్రతీ విద్యార్థికి అందుబాటులో ఉండాలన్న లక్ష్యంతో విద్యాసంస్థలను విస్తరిస్తున్నామని, అవసరమైతే మేడ్చల్ ప్రజల కోసం మరిన్ని సీఎంఆర్ పాఠశాలలను ప్రారంభిస్తామని తెలిపారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలసి క్రికెట్ ఆడి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో అలియాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కంతం శిరీష కృష్ణారెడ్డి, వైస్ చైర్ పర్సన్ మాలతి, మూడు చింతలపల్లి మున్సిపల్ చైర్మన్ జాం రవి, అలియాబాద్, మూడుచింతలపల్లి మున్సిపాలిటీల కౌన్సిలర్ లు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా





కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి
పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలి,
కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుఎల్లారం శేఖర్ రెడ్డి

**కొత్తూర్ జూన్ 12 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కొత్తూరు మండల పరిధిలోని గూడూర్,మక్తగూడ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లు,వార్డు సభ్యులు,కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి పార్టీ శ్రేణుల నుంచి విశేష స్పందన లభించింది. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం, గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లారం శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. నాయకులు, కార్యకర్తలు ఐక్యమత్యంతో ముందుకెళితేనే అనుకున్న లక్ష్యాలను సాధించగలమని ఆయన స్పష్టం చేశారు. గ్రామాల్లో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని స్థానిక ప్రజాప్రతినిధులను కోరారు.కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే కొండంత అండ. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో, ఐక్యంగా పనిచేసి పార్టీని అగ్రస్థానంలో నిలపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్, సీనియర్ నాయకులు అంబటి ప్రభాకర్,గూడూరు సర్పంచ్ దయానంద గుప్తా,గూడూరు సర్పంచ్ బోకుల శ్రీరాములు , దయ్యాల శ్రీను,రాఘవేందర్ రెడ్డి, నవీన్, చంద్రశేఖర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సిద్ధు, చంద్రయ్యా, రాజు, గుండు కుమార్, పద్మారావు, శేఖర్, విశాల్, దర్శన్, కృష్ణ, మల్లేష్, బాలయ్య, యాదయ్య, అరవింద్,దేవేందర్, జంగయ్య, సంపత్, సతీష్, శ్రీను గౌడ్, కయ్యం, ప్రవీణ్, మరియు ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఓట్లతో గెలిచి.. బీఆర్ఎస్ నేతలపైనే కేసులా?

## - ఎమ్మెల్యే యాదయ్యపై నాగేందర్ గౌడ్, ఆంజనేయులు ధ్వజం

**చేవెళ్ల, జూన్ 12 (ప్రజా జ్యోతి):** బీఆర్ఎస్ ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే కాలె యాదయ్య.. అదే పార్టీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టించడం ఎంతవరకు సమంజసమని బీఆర్ఎస్ వికారాబాద్ జిల్లా మాజీ అధ్యక్షుడు జి. నాగేందర్ గౌడ్, చేవెళ్ల నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ దేశమోళ్ల ఆంజనేయులు ప్రశ్నించారు. శుక్రవారం చేవెళ్లలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ..నవాబ్‌పేట్ మండలం మూలమడ గ్రామంలో వాటర్‌మెన్ కిష్టయ్య కుటుంబంపై జరిగిన ఘటనపై వారు స్పందించారు. సర్పంచ్ ఎన్నికల్లో కందాడ స్వాతి నరేందర్ రెడ్డి చేతిలో విజయ యాదయ్య ఓడిపోవడంతో, తన ఓటమికి కిష్టయ్య కుటుంబమే కారణమని భావించి కక్ష సాధింపుతో దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. బాధిత కుటుంబాన్ని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పరామర్శించారని తెలిపారు. అయితే ఎమ్మెల్యే కాలె యాదయ్య గ్రామానికి వెళ్లి బాధితులను కాకుండా దాడి చేసిన వారిని పరామర్శించడం సరికాదని విమర్శించారు. సర్పంచ్ భర్త నరేందర్ రెడ్డిపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. కేసులు, రౌడీషీట్ పేరుతో బెదిరింపులకు పాల్పడటం సరైన విధానం కాదన్నారు. సబితా ఇంద్రారెడ్డి మూలమడ గ్రామానికి ఎందుకు వచ్చారని ప్రశ్నించడం కూడా తగదని పేర్కొన్నారు. అభివృద్ధి పేరుతో అధికార పార్టీలో చేరిన ఎమ్మెల్యే యాదయ్య రెండున్నరేళ్లలో నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏమిటో



ప్రజలకు వివరించాలని వారు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి తప్ప ప్రస్తుతం కొత్తగా చెప్పుకునే పనులు కనిపించడం లేదని ఆరోపించారు. చేవెళ్ల నియోజకవర్గంతో పాటు నవాబ్‌పేట్ మండలంలో రోడ్ల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కనీస మరమ్మతులు కూడా చేపట్టలేని పరిస్థితి నెలకొందన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై దౌర్జన్యాలు కొనసాగితే సహించేది లేదని హెచ్చరించారు. అభివృద్ధి కోసం కాకుండా ఇతర కారణాలతోనే ఎమ్మెల్యే పార్టీ మారారని ఆరోపించారు. బీఆర్ఎస్ ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే రాజీనామా చేసి తిరిగి పోటీ చేసి గెలవాలని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, శంకర్‌పల్లి మండల అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, నవాబ్‌పేట్ మండల అధ్యక్షుడు దయాకర్ రెడ్డి, తలారి యాదయ్య, చేవెళ్ల మండల ఉపాధ్యక్షుడు రామా గౌడ్, దండు సత్యం, చాకలి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ అభివృద్ధి పనులు పూర్తి చేయాలని
# మల్కాజిగిరి కమిషనర్‌కు వినతి

**అల్వాల్ జూన్ 12 (ప్రజా జ్యోతి)** మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి, డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పలు మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులపై వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని వివిధ కాలనీలలో సీసీ రోడ్ల నిర్మాణానికి పరిపాలనా అనుమతులు మంజూరు చేయాలని ఆమె కమిషనర్‌ను కోరారు. సీసీ రోడ్ల నిర్మాణం ద్వారా రహదారి అనుసంధానం మెరుగుపడి, స్థానిక ప్రజలకు రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారడంతో పాటు కాలనీల అభివృద్ధికి కూడా దోహదపడుతుందని ఆమె వివరించారు. అలాగే, భారతి నగర్‌లో వర్షాకాలంలో తరచుగా ఎదురవుతున్న నీటి నిల్వ మరియు డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు స్టార్మ్ వాటర్ డ్రెయిన్ నిర్మాణాన్ని చేపట్టాలని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. డ్రెయిన్ నిర్మాణం పూర్తయితే వర్షపు నీరు సకాలంలో వెళ్లిపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉంటారని ఆమె తెలిపారు. ఇంకా లోత్‌కుంట ప్రాంతంలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న బాక్స్ డ్రెయిన్ నిర్మాణ పనుల విషయాన్ని కూడా ఆమె కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. బాక్స్ డ్రెయిన్ నిర్మాణం పూర్తయితే స్థానిక నివాసితులకు మెరుగైన పారిశుద్ధ్య సదుపాయాలు అందడంతో పాటు, వర్షాకాలంలో ఏర్పడే సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆమె పేర్కొన్నారు. డివిజన్ ప్రజల సంక్షేమం మరియు ప్రాంత సమగ్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని పెండింగ్‌లో ఉన్న అన్ని మౌలిక వసతుల పనులను ప్రాధాన్యత ఆధారంగా పూర్తి చేయాలని శాంతి శ్రీనివాస్ రెడ్డి కమిషనర్‌ను విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డి సంబంధిత అంశాలను



పరిశీలించి, నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిసింది. ఈ సమావేశం సందర్భంగా స్థానిక సమస్యల పరిష్కారంపై చర్చించడంతో పాటు, డివిజన్ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై కూడా సమగ్రంగా చర్చ జరిగినట్లు సమాచారం. స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులు సానుకూలంగా స్పందించినట్లు వెల్లడైంది.

# సంతాన సాఫల్యానికి కొత్త ఆశలు నింపనున్న హీరా ఫెర్టిలిటీ సెంటర్

స్పీకర్ గడ్డం ప్రసాద్‌తో కలిసి ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్ పల్లి,జూన్ 12.(ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్ వెస్ట్ మారేడ్‌పల్లిలోని గుప్తా ఎన్‌క్లేవ్, ఆశ్విన్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన హీరా ఫెర్టిలిటీ సెంటర్ను తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌తో కలిసి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు, నిర్వాహకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, సంతానం కోసం ఎదురుచూస్తున్న దంపతులకు హీరా ఫెర్టిలిటీ సెంటర్ కొత్త ఆశలను అందిస్తుందని అన్నారు.అత్యాధునిక వైద్య సదుపాయాలు, అనుభవజ్ఞులైన వైద్య బృందంతో ప్రజలకు నాణ్యమైన సేవలు అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు. ప్రజారోగ్యానికి ఇలాంటి ప్రత్యేక వైద్య కేంద్రాలు మరింత అవసరమని పేర్కొన్న ఆయన, సెంటర్‌ను స్థాపించిన డాక్టర్ ఫజలున్నీసా మరియు డాక్టర్ సుజన భట్టారు సేవలను అభినందించారు.

# 12 ఏళ్లలో దేశ రూపురేఖలు మార్చిన మోదీ పాలన

ప్రజా సంక్షేమం, పారదర్శక పాలనకు ప్రధాని అంకితభావం : కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి



**బోయిన్ పల్లి, జూన్ 12.(ప్రజా జ్యోతి) :** ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం గత 12 ఏళ్లలో దేశంలో ఎన్నో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న కీలక సమస్యలను పరిష్కరించి చారిత్రాత్మక నిర్ణయాలను అమలు చేసిందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి పేర్కొన్నారు.సికింద్రాబాద్‌లో నిర్వహించిన మేధావుల సదస్సులో ఆయన ప్రసంగించారు.దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పలు చట్టపరమైన, పరిపాలనా సంస్కరణలు తీసుకువచ్చినట్లు తెలిపారు. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నట్లుగా ఆర్టికల్-370 రద్దు, అయోధ్యలో శ్రీరామ మందిర నిర్మాణం, ట్రిపుల్ తలాక్ రద్దు, ఉగ్రవాద నిర్మూలనకు కఠిన చర్యలు వంటి చారిత్రాత్మక నిర్ణయాలను మోదీ ప్రభుత్వం అమలు చేసిందన్నారు.దేశ గౌరవం, అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ప్రపంచంలో అరుదైన రీతిలో ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న 12 ఏళ్ల కాలంలో ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా దేశ సేవలో నిమగ్నమైన నాయకుడు నరేంద్ర మోదీ అని కొనియాడారు.

తన తల్లి మరణించిన రోజున కూడా వ్యక్తిగత విషాదాన్ని పక్కనపెట్టి ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొని విధి నిర్వహణకు ప్రాధాన్యత ఇచ్చిన గొప్ప నాయకుడు మోదీ అని పేర్కొన్నారు. ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన సమయంలో తాను "ప్రధానమంత్రి కాదు.. ప్రధాన సేవకుడిని" అని చెప్పిన మోదీ, గత 12 ఏళ్లలో ఆ మాటలను చేతల్లో చూపించి నిరూపించారని తెలిపారు. నీతి, నిజాయితీ, పారదర్శకతకు ప్రాధాన్యమిస్తూ అవినీతి ఆరోపణలకు తావులేకుండా పరిపాలన అందిస్తున్న నాయకుడు నరేంద్ర మోదీ అని పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న నాయకత్వం మోదీదేనని అన్నారు.ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు నర్మదా మల్లికార్జున్, కార్పొరేటర్లు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దన్నాడ జంగయ్య యాదవ్ జన్మదిన వేడుకలు

బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,కోడిచర్ల తాండ కంటెస్టెంట్ సర్పంచ్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా జంగయ్య యాదవ్ జన్మదిన వేడుకలు





**కొత్తూర్ జూన్ 12 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మండలంలోని కోడిచెర్ల మాజీ సర్పంచ్ జంగయ్య యాదవ్ నివాసంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. జీవితంలో మనం కలిసే వారిలో కొందరే మన మనో భావాలకు , ఆలోచనలకు అనుగుణంగా వుంటారు.మా అంతిమ లక్ష్యం సమాజానికి దూరంగా ఉన్న సాయంకోసం ఎదురుచూసే ఎన్నో కళ్ళకు విశ్రాంతి కలగచేయడమే ఇవన్నీ దానికోసం చేసే కర్మలు మాత్రమే అని అన్నారు.ఈ కార్యక్రమంలో కోడిచర్ల తండా డిప్యూటీ సర్పంచ్ స్వప్న రాందాస్ నాయక్,1వ వార్డు సభ్యులు సంతోష్ నాయక్, 2వ వార్డు సభ్యులు వినోద్ నాయక్ 4వ వార్డు సభ్యులు భాస్కర్ నాయక్ 7వ వార్డు సభ్యులు బిచ్య నాయక్ మాజీ సర్పంచ్ సంతోష్ నాయక్,బి ఆర్ఎస్ నాయకులు దేవు నాయక్, తావు నాయక్, శంకర్ నాయక్, చందర్ నాయక్,మాజీ డిప్యూటీ సర్పంచ్ మోహన్ నాయక్,రఘునాయక్, నర్సింహా గౌడ్, గోపాల్ నాయక్, జ్యోతి నాయక్,అభిమానులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# శిథిలస్థితిలో నాగర్‌కుంట గ్రామపంచాయతీ భవనం









**ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయం..**

**బయటే సమావేశాలు నిర్వహిస్తున్న గ్రామస్థులు**

**సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన సర్పంచ్ పాలమాకుల మల్లయ్య**

**షాబాద్, జూన్ 12 (ప్రజాజ్యోతి ):** షాబాద్ మండల పరిధిలోని నాగర్‌కుంట గ్రామపంచాయతీ కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరుకుని ప్రజలు, సిబ్బందిలో ఆందోళన రేకెత్తిస్తోంది. గోడలకు భారీ పగుళ్లు ఏర్పడటం, పైకప్పు పెచ్చులు ఊడిపడటం, వర్షాకాలంలో నీరు కారడం వంటి సమస్యలతో భవనం ప్రమాదకరంగా మారింది. ఎప్పుడు ఏ భాగం కూలిపోతుందోనన్న భయంతో అధికారులు, ప్రజలు కార్యాలయంలోకి వెళ్లడానికి సైతం జంకుతున్నారు.

గ్రామంలోని వివిధ సమస్యలు, అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై సర్పంచ్‌ను కలిసేందుకు వచ్చే గ్రామస్థులు భవనం పరిస్థితిని చూసి భయాందోళనకు గురవుతున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో సమావేశాలు నిర్వహించాల్సిన పరిస్థితి ఉన్నప్పటికీ, భవనం భద్రతపై అనుమానాల కారణంగా చాలా సందర్భాల్లో కార్యాలయం బయటనే కూర్చుని చర్చలు జరుపుతున్నట్లు గ్రామస్థులు చెబుతున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి జరిగే సమావేశాలు సైతం భవనం వెలుపలే నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు.

ఈ సమస్యను నాగర్‌కుంట సర్పంచ్ పాలమాకుల మల్లయ్య స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. గ్రామపంచాయతీ భవనం దుస్థితిని వివరించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన అధికారులు సమస్యను పరిశీలించి పరిష్కారానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

ప్రతిరోజూ ధ్రువపత్రాలు, పన్నుల చెల్లింపులు, ఇతర పరిపాలనా సేవల కోసం గ్రామస్థులు కార్యాలయానికి వస్తుండగా, శిథిలావస్థలో ఉన్న భవనం వారి ప్రాణాలకు ముప్పుగా మారిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో భవనం మరింత బలహీనపడే అవకాశం ఉందని, ప్రమాదం సంభవించేలోపు అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

పలుమార్లు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా శాశ్వత పరిష్కారం లభించలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే కొత్త గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని లేదా అత్యవసర మరమ్మతులు చేపట్టి ప్రజలు, సిబ్బంది భద్రతను కాపాడాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఆర్య వైశ్య లకు అండగా ఉంటా.





**ఆర్య వైశ్యులు రాజకీయంగా రాణించాల్సి ఉంది: ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.**

**వైశ్యుల అభ్యున్నతి కోసం కృషి: మాజీ ఎంపీ టి జి వెంకటేష్.**

**రంగారెడ్డి జూన్ 12 (ప్రజా జ్యోతి)** ఆర్యవైశ్యులు రాజకీయంగా ముందుకు రావాలని, అన్ని విషయాల్లో వారికి అండగా ఉంటానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. రాష్ట్రంలో మున్సిపల్ సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన ఆర్యవైశ్యుల సన్మాన కార్యక్రమం, ఆర్యవైశ్య మహాసభ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఐ ఎస్ సదన్ డివిజన్ పరిధిలోని సామ సరస్వతి గార్డెన్ లో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మాజీ మంత్రి టీజీ వెంకటేష్, మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా హాజరయ్యారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ఆర్యవైశ్యుల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆర్యవైశ్యులు రాజకీయంగా ముందుకు రావాలని కోరారు. సభ అద్యక్షులు రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో అతిపెద్ద సభ్యత్వాలు ఉన్న ఏకైక మహాసభ ఆర్యవైశ్య మహాసభ అని అన్నారు. లక్ష అరవై వేల మంది ఆర్యవైశ్యులు శాశ్వత సభ్యులు ఉన్నారని ఈ రెండు సంవత్సరాల్లో రెండు లక్షల సభ్యత్వాలు చేసే బాధ్యత 34 జిల్లాల అధ్యక్షులు రాష్ట్ర కమిటీ సభ్యులు తీసుకోవాలని కోరారు. ఉప్పల్ బగాయత్తులో గత ప్రభుత్వం ఇచ్చిన ఐదు ఎకరాల స్థలంలో భవన నిర్మాణం, చింతల్ బస్తీలో ఉన్న ఆంధ్రప్రదేశ్ తెలంగాణ చెందిన స్థలంలో భవన నిర్మాణం, తిరుపతిలో సత్రం నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఆర్యవైశ్యుల ఆశాజ్యోతి మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ కొణిజేటి రోశయ్య జ్ఞాపకార్థం నిరుపేద విద్యార్థుల కోసం కోటి రూపాయల నిధిని ఏర్పాటు చేసి స్కాలర్షిప్లను అందజేయనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు ఆర్థికంగా సహకారం అందించాలన్నారు. మాజీ మంత్రి టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు . మాజీ ఎమ్మెల్యే బిగ్గల గణేష్ గుప్త మాట్లాడుతూ ఆర్యవైశ్యుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి అయిన ఉన్నట్లు తెలిపారు ఉప్పల్ బగాయత్తులో ఆర్యవైశ్యుల కోసం గత ప్రభుత్వంలో ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించినట్లు ఆయన తెలిపారు. ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలని ఆయన కోరారు. ఒక్క సత్రాలు అన్నదానాలు కాదు రాజకీయంగా ఎదిగి ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగే విధంగా కృషి చేయాలన్నారు. అంతకుముందు రాష్ట్ర ఉపాధ్యక్షులు కాచం సత్యనారాయణ గుప్తా,

ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శిగా కండ్లే మల్లికార్జున్, కోశాధికారిగా రేణిగుంట్ల గణేష్ గుప్తా, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇరుకుల రామకృష్ణ ,అదనపు కార్యదర్శి ముక్తా శ్రీనివాస్ ,అడ్మినిస్ట్రేటివ్ ఉపాధ్యక్షులు వంగెట్టి అశోక్ కుమార్ ,చీఫ్ కోఆర్డినేటర్ చింతల రవికుమార్ గుప్తా, రాజకీయ కమిటీ చైర్మన్ ఆగిరి వెంకటేష్ రాజకీయ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా పద్మా రాము గుప్తా, ఉప్పల్ బగాయత్ భవనం నిర్మాణ కమిటీ చైర్మన్ పలబట్ల ఆనంద్ బాబు, తిరుపతి భవన నిర్మాణ కమిటీ చైర్మన్ దోసపాటి వెంకటేశ్వర్ రావు ,చింతల్ బస్తి భవన నిర్మాణ కమిటీ చైర్మన్ విసనకర్ల చంద్రకుమార్, మహిళా కమిటీ చైర్మన్ గా భవాని, ప్రధాన కార్యదర్శిగా సామ్రాజ్యలక్ష్మి ,ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు, ఈసీ నెంబర్లు, అనుబంధ సంస్థల చైర్మన్లు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గండే సురేష్ గుప్తా, ప్రధాన కార్యదర్శి బిల్లకంటి కిరణ్ కుమార్ గుప్తా ,కోశాధికారి బద్రీనాథ్ గుప్తా ,వాసవి సేవా దళ్ అధ్యక్షులు బచ్చు మహేష్ గుప్తా, తెరెటిపల్లి శ్రీనివాస్ గుప్తా, రంగారెడ్డి జిల్లా మహిళ ప్రధాన కార్యదర్శి కొండూరు రాధిక శ్రీకాంత్ గుప్త, నాళ్ళ శ్రీనివాస్ గుప్తా, నీలా మధుసూదన్ గుప్తా, వివిధ జిల్లాల నుండి పెద్ద ఎత్తున వేలాదిమంది ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# బోయిన్ పల్లి మార్కెట్ యార్డ్ పక్కన 8 ఎకరాల భూమి వివాదం

**రూ.400 కోట్ల ప్రభుత్వ భూమి ప్రైవేటు ఎలా అయింది?**

**టీఆర్ఎస్ నేత మన్నే క్రిశాంక్ ప్రశ్న**

**ఈ భూమి వివాదం పై ఎమ్మెల్యే, కంటోన్మెంట్ అధికారులు ఎందుకు మౌనం?**

**ప్రభుత్వ భూమిని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడంపై పలు అనుమానాలు**

**ఇందులో ఎవరి వాటా ఎంత?**

**తేల్చాల్సిన సమయం వచ్చిందన్న క్రిశాంక్**

**సికింద్రాబాద్ :** బోయిన్పల్లి మార్కెట్ యార్డ్ సమీపంలోని సుమారు 8 ఎకరాల భూమి వివాదం మరోసారి రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. సుమారు రూ.400 కోట్ల విలువైన ఈ భూమిని ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లేలా ప్రభుత్వం సహకరించిందని టీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నే క్రిశాంక్ ఆరోపించారు. శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గతంలో ప్రభుత్వ భూమిగా పేర్కొన్న ఈ స్థలం ఇప్పుడు ప్రైవేట్ వ్యక్తుల పేర్లతో బోర్డులు వెలుస్తుండడం వెనుక అనేక అనుమానాలు ఉన్నాయని అన్నారు. ఒకప్పుడు ఈ భూమిని ప్రభుత్వ ఆస్తిగా ప్రకటించి కాపాడాలని డిమాండ్ చేసిన నాయకులే నేడు మౌనం వహించడం ఆశ్చర్యకరమని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే శ్రీ గణేష్ గతంలో తన సోషల్ మీడియా వేదికగా ఈ భూమిని ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ చేసిన పోస్టులను ఇప్పుడు బయటపెట్టి ప్రజలకు చూపిస్తున్నామని తెలిపారు. అప్పుడు ప్రభుత్వ భూమి అయిన స్థలం ఇప్పుడు ప్రైవేట్ ఆస్తిగా ఎలా మారిందో ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోని కొందరు మంత్రులు, కంటోన్మెంట్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల అండదండలతో ఈ భూమిని కబ్జా చేసే ప్రయత్నాలు జరిగాయని ఆరోపించారు. కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడంలో ఎవరి పాత్ర ఎంత ఉందో పూర్తిస్థాయిలో విచారణ జరిపి బయటపెట్టాలని డిమాండ్ చేశారు. కంటోన్మెంట్ ప్రాంతంలో ఉన్న ఈ విలువైన భూమిని పేదల కోసం డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణానికి వినియోగించాల్సిందిపోయి, ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లడం ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమని ఆయన అన్నారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు, అధికారులపై ఉందని, అయితే ఈ వ్యవహారంలో ఎమ్మెల్యే, కంటోన్మెంట్ అధికారులు, పోలీసులు ఎందుకు మౌనం పాటిస్తున్నారో చెప్పాలని ప్రశ్నించారు. ఈ భూమి వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి నిజాలు వెలుగులోకి తీసుకురావాలని, లేకపోతే కంటోన్మెంట్ ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు, ధర్నాలు నిర్వహిస్తామని మన్నే క్రిశాంక్ హెచ్చరించారు.

# సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ పనులు వేగవంతం చేయాలి

**మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పాలమూరు-రంగారెడ్డి**

**దిండి ఎత్తిపోతల పథకాల పురోగతిపై కమిషనర్ సమీక్ష**




**ఇబ్రహీంపట్నం జూన్ 12 ప్రజాజ్యోతి:** సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పునరావాసం, పరిహారం చెల్లింపుల ప్రక్రియలను వేగవంతం చేసి, పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని రెవెన్యూ పునరావాసం, పునర్ఉపాధి మరియు భూసేకరణ (=ఒ= ఒ ా్జూ) కమిషనర్ కె. శివకుమార్ నాయుడు అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై సమీక్ష సమావేశంలో పాల్గొనేందుకు కలెక్టరేట్‌కు విచ్చేసిన కమిషనర్ కె. శివకుమార్ నాయుడుకు, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) అనంత్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఏఓ) సునీల్ ఘన స్వాగతం పలికారు. అనంతరం సమీకృత జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కమిషనర్ మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, దిండి ఎత్తిపోతల పథకం తదితర ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించారు. భూసేకరణ, అవార్డుల జారీ, పరిహారం చెల్లింపులు, పునరావాస చర్యలు, పెండింగ్ కేసుల పరిష్కారం తదితర అంశాలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. ప్రాజెక్టుల అమలులో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న సాగునీటి ప్రాజెక్టులు నిర్దేశిత గడువులోగా పూర్తయ్యేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో కందుకూరు, ఇబ్రహీంపట్నం రెవెన్యూ డివిజన్ల ఆర్డీవోలు, నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, ఆమనగల్లు, మాడ్గుల్ తహసీల్దార్లు మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## క్రికెట్ ఆడిన మల్లారెడ్డి

**హైదరాబాద్ :** మేడ్చల్ నియోజకవర్గంలో విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా మాజీ మంత్రి మల్లారెడ్డి సరికొత్త అడుగులు వేశారు. స్థానిక విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా కొత్త విద్యా సంస్థలను ఆయన ప్రారంభించారు. మేడ్చల్, శామీర్‌పేట ప్రాంతాలలో నూతనంగా ఏర్పాటు చేసిన సీఎంఆర్, మల్లారెడ్డి పాఠశాల బ్రాంచ్‌లను మల్లారెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి సరదాగా గడిపారు. వారితో క్రికెట్ ఆడి, అక్కడి వాతావరణంలో ఉత్సాహాన్ని నింపారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ మల్లారెడ్డి చేసిన సందడి అందరినీ ఆకట్టుకుంది. అనంతరం జరిగిన సభలో మల్లారెడ్డి మాట్లాడుతూ... తనను వరుసగా మూడుసార్లు గెలిపించిన మేడ్చల్ నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు. వారికి కృతజ్ఞతగా వారి పిల్లలకు అతి తక్కువ ఫీజులతోనే నాణ్యమైన కార్పొరేట్ విద్యా సౌకర్యాలను కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ఒక సీఎంఆర్ స్కూల్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. భవిష్యత్తులో అవసరమైతే మరిన్ని పాఠశాలలను ప్రారంభిస్తామని, నాణ్యమైన విద్యను అందరికీ చేరువ చేయడమే తమ ఆశయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్లు శ్రీదేవి, శిరీష, మున్సిపల్ చైర్మన్ జామూ రవి, మాజీ లైబ్రరీ చైర్మన్ భాస్కర్ యాదవ్, జగన్ రెడ్డి, దయానంద్ యాదవ్, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీజీ ఐసెట్-2026 ఫలితాలు విడుదల

**హైదరాబాద్ :** తెలంగాణలోని ఎంబీఏ, ఎంసీఏ కళాశాలల్లో ప్రవేశాల నిమిత్తం నిర్వహించిన టీజీ ఐసెట్-2026 ఫలితాలు విడుదలయ్యాయి. శుక్రవారం మధ్యాహ్నం 3:30 గంటలకు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య బాలకిష్టారెడ్డి ఇతర ఉన్నతాధికారులతో కలిసి ఈ ఫలితాలను విడుదల చేశారు. ఫలితాలతో పాటు అభ్యర్థుల ర్యాంకు కార్డులను కూడా అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. నల్గొండలోని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో మే 13, 14 తేదీల్లో ఈ కంప్యూటర్ ఆధారిత ప్రవేశ పరీక్షను నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 56,000 మంది అభ్యర్థులు ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్నారు. పరీక్ష అనంతరం మే 29న ప్రాథమిక కీని విడుదల చేసిన అధికారులు, తాజాగా తుది ఫలితాలను ప్రకటించారు. పరీక్షకు హాజరైన అభ్యర్థులు తమ హాల్ టికెట్ నంబర్, రిజిస్ట్రేషన్ నంబర్ మరియు పుట్టిన తేదీ వివరాలను తిఇవబి.బిణఇష్ట్రవ.జీఇ.తిని అనే అధికారిక వెబ్‌సైట్‌లో నమోదు చేసి ర్యాంకు కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ ర్యాంకు కార్డులో సెక్షన్ల వారీగా సాధించిన మార్కులు, మొత్తం నార్మలైజ్డ్ స్కోర్, ర్యాంకు వివరాలను పొందుపరిచారు. జూలై నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియ జరగనుంది.

## 2047 నాటికి వికసిత్ భారత్‌గా మార్చడమే లక్ష్యమన్న అరుణ

**హైదరాబాద్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సుస్థిర నాయకత్వంలో భారతదేశం అంతర్జాతీయ స్థాయిలో అద్భుతమైన గుర్తింపును సొంతం చేసుకుందని బీజేపీ ఎంపీ డీకే అరుణ కొనియాడారు. 2047 నాటికి దేశాన్ని 'వికసిత్ భారత్'గా మార్చడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం బలమైన వ్యూహంతో ముందుకు సాగుతోందని ఆమె స్పష్టం చేశారు. మహిళా సాధికారత, అన్నదాతల సంక్షేమానికి మోదీ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను అరుణ ప్రత్యేకంగా ప్రస్తావించారు. 2030 నాటికి దేశవ్యాప్తంగా 3 కోట్ల మంది మహిళలను 'లఖ్‌పతి, క్రోర్‌పతి దీదీలు'గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అడుగులు పడుతున్నాయని చెప్పారు. అలాగే వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూ, రైతులకు ఎకరాకు రూ. 24 వేల వరకు ఎరువుల సబ్సిడీని అందిస్తోందని, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, సుకన్య సమృద్ధి యోజన వంటి పథకాలు ప్రజల జీవితాల్లో ఎంతో భరోసానిచ్చాయని వివరించారు. మోదీ తీసుకున్న సాహసోపేతమైన, విప్లవాత్మక నిర్ణయాల వల్లే భారత్ నేడు ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని అరుణ మీడియాతో వ్యాఖ్యానించారు. దేశ భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఉగ్రవాదంపై కేంద్రం ఉక్కుపాదం మోపిందని చెప్పారు.

## గౌలిపురలో రాష్ట్రస్థాయి బాక్సింగ్ ఛాంపియన్ షిప్

**హైదరాబాద్ :** గౌలిపురా లోని ఆలే నరేంద్ర స్పోర్ట్స్ కాంప్లెక్స్, మిత్రా క్లబ్ లో తేదీ 13 జూన్, 14 జూన్ 2026 (రెండు రోజుల పాటు) రాష్ట్ర స్థాయి బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు జరగనున్నాయి మిత్రా వారియర్స్ బాక్సింగ్ క్లబ్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఛాంపియన్ షిప్ పోటీలలో 15 సంవత్సరాల లోపు బాల బాలికలు పాల్గొంటారు. వివిధ రాష్ట్రాలకు చెందిన రాష్ట్ర స్థాయి 15 సంవత్సరాల లోపు క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొంటారు. మిత్ర వారియర్స్ బాక్సింగ్ క్లబ్ నిర్వాహకులు బి ఉదయ్ కుమార్, మహేష్ బాబు, భుజేందర్ బాబు, సందేశ్ సింగ్, ప్రేమ్ రాజ్ తదితరుల పర్యవేక్షణలో ఛాంపియన్ షిప్ పోటీలు జరుగనున్నాయి.

# తెలంగాణ కాంగ్రెస్‌లో తారాస్థాయికి పోరు



**హైదరాబాద్ :** తెలంగాణ కాంగ్రెస్‌లో 'కయ్యాల సంస్కృతి' మరోసారి బహిర్గతమైంది. అధికారంలోకి వచ్చి పరిపాలన సాగిస్తున్నప్పటికీ, పార్టీ అంతర్గత వ్యవహారాలు, నేతల మధ్య సమన్వయ లోపం అధిష్టానానికి పెద్ద తలనొప్పిగా మారాయి. మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మీనాక్షీ నటరాజన్ నామినేషన్ సాంకేతిక కారణాలతో రద్దయిన వివాదం సల్లారకముందే.. పార్టీని తీవ్ర ఆత్మరక్షణలో పడేసే మరో సరికొత్త వివాదం తెరపైకి రావడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సీనియర్ కాంగ్రెస్ నేత, ప్రభుత్వ విప్ మహ్మద్ షబ్బీర్ మాట్లాడినట్లుగా చెబుతున్న ఒక ఆడియో రికార్డింగ్ సోషల్ మీడియాలో లీక్ కావడం ఇప్పుడు టీపీసీసీ లో రేకెత్తిస్తున్న ప్రకంపనలకు అద్దం పడుతోందిదాదాపు మూడు నెలల క్రితం నాటిదిగా భావిస్తున్న ఈ ఆడియో క్లిప్‌లో.. షబ్బీర్ అలీ పార్టీ అంతర్గత పోకడలపై, ముఖ్యంగా ప్రస్తుతం పార్టీ బాధ్యతలు చూస్తున్న పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వ్యవహరిస్తున్న తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. పార్టీలో పదవులను అమ్ముకుంటున్నారని, లూప్‌హోల్స్‌ను వాడుకుంటూ ఇతర ప్రయోజనాలను డిమాండ్ చేస్తున్నారనే అర్థం వచ్చేలా అందులోని వ్యాఖ్యలు ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు డబ్బు ఇస్తే కొనుక్కోగలిగే పార్టీగా మారిపోయింది అని దశాబ్దాల కాలంగా పార్టీని నమ్ముకున్న ఒక సీనియర్ నేత నోట రావడం కేవలం ఒక వ్యక్తిగత అసంతృప్తి మాత్రమే కాదు.. పార్టీలో అంతర్గతంగా నివురు గప్పిన నిప్పులా ఉన్న తీవ్ర అసమ్మతికి ఇది నిదర్శనం.కాంగ్రెస్‌లో పీసీసీ చీఫ్‌ను టార్గెట్ చేస్తూ వ్యతిరేక ప్రచారం మరియు లీక్‌ల పర్వం వెనుక ఒక పెద్ద వ్యూహాత్మక ఆధిపత్య పోరు దాగి ఉందన్నది స్పష్టమవుతోంది. ఒకవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పగ్గాలతో పాలనలో బిజీగా ఉంటే, మరోవైపు సంస్థాగతంగా పార్టీని నడిపించే పీసీసీ పీఠంపై కొందరు సీనియర్లు మొదటి నుంచీ అసంతృప్తితో ఉన్నారు. తమను కాదని వలస వచ్చిన వారికో, లేదా జూనియర్లకో ప్రాధాన్యత ఇస్తున్నారనే భావన పాత కాంగ్రెస్ శ్రేణుల్లో బలంగా నాటుకుపోయింది. ఈ క్రమంలోనే పీసీసీ చీఫ్ ఇమేజ్‌ను డ్యామేజ్ చేయడానికి ఇటువంటి ఆడియో క్లిప్పింగులను అస్త్రాలుగా వాడుకుంటున్నారనే ప్రచారం జరుగుతోంది.ఈ వ్యవహారాని ముందే జరిగిన మీనాక్షీ నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ ఉదంతం కూడా ఈ అంతర్గత కుట్రల కోణాన్ని బలపరుస్తోంది. తెలంగాణకు సంబంధించిన ఒక పాత ప్రైవేట్ కోర్టు కేసు వివరాలను మీనాక్షి తన అఫిడవిట్‌లో దాచారంటూ బీజేపీ అభ్యంతరం వ్యక్తం చేయడం వల్ల ఆమె నామినేషన్ రద్దయింది. అయితే, ఇక్కడి ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే.. మధ్యప్రదేశ్‌లో పోటీ చేస్తున్న మీనాక్షికి వ్యతిరేకంగా ఆ కోర్టు పత్రాలను, లీగల్ నోటీసులను స్వయంగా తెలంగాణ కాంగ్రెస్‌లోని ఒక వర్గమే శత్రుపక్షానికి చేరవేసిందంటూ బీజేపీ సీనియర్ నేత కైలాష్ విజయవర్గియా బహిరంగంగా వ్యాఖ్యానించారు. అంటే, సొంత పార్టీ ఇన్‌ఛార్జ్‌ను ఓడించడానికి లేదా దెబ్బతీయడానికి రాష్ట్ర నేతలే వెన్నుపోటు పొడిచారనే వాదనకు ఇది బలం చేకూరుస్తోంది.ఈ రెండు పరిణామాలను కలిపి చూస్తే తెలంగాణ కాంగ్రెస్‌లో గ్రూపు రాజకీయాలు ఏ స్థాయికి చేరాయో అర్థం చేసుకోవచ్చు. కాంగ్రెస్ సాంప్రదాయక బలహీనత అయిన సొంత పార్టీ నేతలే కాళ్లు లాగడం అనేది అధికారంలో ఉన్నప్పుడు కూడా మారలేదని ఈ సంఘటనలు నిరూపిస్తున్నాయి. పీసీసీ చీఫ్‌పై వ్యతిరేక ప్రచారం ఒకవైపు, నియోజకవర్గాల్లో స్థానిక నేతల మధ్య టికెట్లు, పదవుల లొల్లి మరోవైపు పార్టీ క్యాడర్‌ను అయోమయంలో పడేస్తోంది. ఒకరిపై ఒకరు నిఘా పెట్టుకుంటూ, ఫోన్ కాల్స్ రికార్డ్ చేసుకుని లీక్ చేసే స్థాయికి దిగజారడం పార్టీ క్రమశిక్షణను ప్రశ్నిస్తోంది. తెలంగాణ కాంగ్రెస్‌కు ఇప్పుడు బయట ఉన్న విపక్షాల కంటే లోపల ఉన్న 'సొంత శత్రువుల' నుంచే ఎక్కువ ప్రమాదం పొంచి ఉంది. అధికారంలో ఉన్నాం కదా అనే ధీమాతో అంతర్గత కుమ్ములాటలను ఇలాగే నిర్లక్ష్యం చేస్తే, అది ప్రభుత్వంపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపే అవకాశం ఉంది.

# నేర పరిశోధనలో కొత్త అధ్యాయం..

**సీఐడీ విభాగంలో అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్, షీ సైబర్ ల్యాబ్ ఆవిష్కరించిన డీజీపీ సి.వి. ఆనంద్**

**కృత్రిమ మేధస్సు ఆధారిత స్మార్ట్ క్రైమ్ అనాలిటిక్స్ సిస్టమ్ ప్రారంభం**

**నేర పరిశోధన, డేటా విశ్లేషణ, బాధితుల అభిప్రాయాల సేకరణలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం**



**హైదరాబాద్ :** సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న తరుణంలో నేరాల స్వరూపం కూడా వేగంగా మారుతోందని, అలాంటి పరిస్థితుల్లో ఆధునిక సాంకేతికతను వినియోగించడమే సమర్థవంతమైన పోలీసింగ్‌కు మూల సూత్రమని రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ (డీజీపీ) శ్రీ సి.వి. ఆనంద్ అన్నారు. నేర నియంత్రణ, దర్యాప్తు, సైబర్ నేరాల ఛేదన, డేటా విశ్లేషణ వంటి రంగాల్లో సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని సీఐడీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్‌తో పాటు షీ సైబర్ ల్యాబ్‌ను డీజీపీ శుక్రవారం నాడు ప్రారంభించారు. కృత్రిమ మేధస్సు (ఎఐ) ఆధారిత స్మార్ట్ క్రైమ్ అనాలిటిక్స్, డేటా మేనేజ్‌మెంట్, స్మార్ట్ కాన్ఫరెన్స్ సదుపాయాలతో రూపొందించిన ఈ వ్యవస్థ నేర పరిశోధనలో కొత్త ఒరవడికి నాంది పలుకుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో డీజీపీ మాట్లాడుతూ తెలంగాణ పోలీస్ శాఖ సాంకేతిక వినియోగంలో దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు సాధించిందన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తెలంగాణ పోలీసులు వినూత్న ఆవిష్కరణలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా సైబర్ నేరాల నియంత్రణ, డిజిటల్ ఫోరెన్సిక్ దర్యాప్తు, డేటా ఆధారిత పోలీసింగ్, క్రైమ్ అనాలిటిక్స్ రంగాల్లో తెలంగాణ పోలీస్ శాఖ విశేష పురోగతి సాధించిందని తెలిపారు.ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడంతో పాటు నేరాలపై వేగవంతమైన చర్యలు తీసుకునేందుకు తెలంగాణ పోలీస్ శాఖ నిరంతరం కొత్త సాంకేతిక వ్యవస్థలను అందుబాటులోకి తీసుకొస్తోందన్నారు. ఇటీవల ఏర్పాటు చేసిన 'టీ–స్పార్క్' (౧–ాఖంఖీఐ) వంటి సాంకేతిక బృందాలు పోలీసింగ్‌లో ఆధునిక విధానాలను ప్రవేశపెట్టడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని వివరించారు.

# అటు కేసీఆర్... ఇటు కేటీఆర్




**మెదక్ :** తెలంగాణ రాజకీయాలు అత్యంత ఆసక్తికరంగా సాగుతున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్య ఓటమి తర్వాత కొంతకాలంగా స్తబ్దుగా ఉన్న బీఆర్ఎస్ ఇప్పుడు మైండ్ బ్లోయింగ్ ప్లాన్‌తో పొలిటికల్ గ్రౌండ్‌లోకి దూకేందుకు సిద్ధమైంది. పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇద్దరూ ఒకేసారి క్షేత్రస్థాయిలోకి రాబోతుండటం రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనంగా మారింది. తండ్రీకొడుకులు ఇద్దరూ ఒకే వ్యూహంతో, కానీ భిన్న రూపాల్లో ప్రజల ముందుకు రావడం ఇప్పుడు అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమవుతోంది. ఎన్నికల ఫలితాల తర్వాత కేసీఆర్ ఎక్కువగా ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారంటూ ప్రత్యర్థి పార్టీలు చేస్తున్న విమర్శలకు గట్టి కౌంటర్ ఇచ్చేందుకు గులాబీ బాస్ రూట్ మ్యాప్ సిద్ధం చేస్తున్నారు. తెలంగాణవ్యాప్తంగా భారీ బస్సు యాత్రకు కేసీఆర్ శ్రీకారం చుట్టబోతున్నారు. ఈ యాత్ర ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాలను కవర్ చేస్తూ, నేరుగా ప్రజలతో మమేకం కావాలని ఆయన భావిస్తున్నారు. క్షేత్రస్థాయిలో కేడర్‌లో మళ్లీ మునుపటి జోష్ నింపడం, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడమే లక్ష్యంగా ఈ యాత్ర సాగనుంది. ప్రస్తుతం పార్టీ ముఖ్య నేతలు ఈ బస్సు యాత్రకు సంబంధించిన రూట్ మ్యాప్‌ను ఫైనలైజ్ చేసే పనిలో నిమగ్నమయ్యారు.మరోవైపు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సరికొత్త పంథాను ఎంచుకున్నారు. తండ్రి బస్సు యాత్ర చేస్తుంటే, కొడుకు సుదీర్ఘ పాదయాత్రకు సిద్ధమవుతున్నారు. యువతను, సామాన్య ప్రజలను ఆకట్టుకునేలా సుదీర్ఘ కాలం పాటు ఈ పాదయాత్ర సాగనుంది. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను స్వయంగా తెలుసుకుంటూ, జనాన్ని పలకరిస్తూ సాగనున్న ఈ యాత్ర పార్టీకి కొత్త ఊపిరి పోస్తుందని బీఆర్ఎస్ శ్రేణులు గట్టి నమ్మకంతో ఉన్నాయి. తండ్రి బస్సుపై ఉంటూ.. కొడుకు నడుస్తూ జనాన్ని పలకరించే ఈ డ్యూయల్ స్ట్రాటజీ తెలంగాణ పొలిటికల్ సర్కిల్స్‌లో ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.ప్రస్తుతం తెలంగాణలో పొలిటికల్ సినారియో పూర్తిగా మారిపోయింది. ఓ వైపు అధికార కాంగ్రెస్, మరోవైపు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ.. రెండు పార్టీలు బీఆర్ఎస్‌ను తీవ్రంగా కార్నర్ చేశాయి. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కకుండా, ముమ్ముందు ఆ పార్టీని మూడో స్థానంలోకి నెట్టేయాలని ఉమ్మడిగా గట్టి వ్యూహాలు రచిస్తున్నాయి.ఇలాంటి అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో తామేంటో, తమ సత్తా ఏంటో చాటాల్సిన అగ్నిపరీక్ష బీఆర్ఎస్‌కు ఎదురైంది. పార్టీని మళ్లీ పూర్వ వైభవానికి తీసుకురావాలంటే జనంలోకి వెళ్లడం మినహా మరో మార్గం లేదని గులాబీ అధిష్ఠానం భావించింది. అందుకే ఇంతకాలం లో–ప్రొఫైల్ మెయింటైన్ చేసిన కేసీఆర్, కేటీఆర్ ఇద్దరూ ఒకేసారి రోడ్లపైకి వస్తున్నారు.బీఆర్ఎస్ శ్రేణుల్లో ఈ వార్త కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది. ఈ రెండు యాత్రల పూర్తి షెడ్యూల్, అధికారిక రూట్ మ్యాప్స్ త్వరలోనే విడుదల కానున్నాయి. మరి తండ్రీ కుమారుల స్ట్రాటజీ బీఆర్ఎస్‌ను మళ్లీ రేసులోకి తెస్తుందా? కాంగ్రెస్, బీజేపీల ముకుమ్మడి దాడిని తట్టుకుని గులాబీ పార్టీ పూర్వ వైభవాన్ని సాధిస్తుందా? అనేది రాబోయే రోజుల్లో తేలనుంది.

## దివ్యాంగుల వైద్యానికి ఆర్థిక సహాయం

**రూ.50 వేల చెక్కు అందించిన జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్**

**రాజన్న సిరిసిల్ల :** ఇద్దరు దివ్యాంగుల వైద్యానికి ఆర్థిక సహాయం అందజేశారు.బోయినపల్లి మండలం దేశాయిపల్లి గ్రామానికి చెందిన కళ్యాణం కొమురవ్వకు నలుగురు పిల్లలు. వారిలో ఇద్దరు దివ్యాంగులు.దివ్యాంగురాలైన సాగరిక,దివ్యాంగుడైన వేణు అనారోగ్యానికి గురయ్యారు.వారికి ప్రభుత్వ,ప్రైవేటు హాస్పిటల్లో వైద్యం చేయించారు. కొమురవ్వ భర్త గల్ఫ్ కు వెళ్లి అక్కడే మరణించారు.ఆమెకు ఎలాంటి ఆస్తిపాస్తులు లేకపోవడంతో జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ ను కలిసి తమ ఇబ్బందులను విన్నవించారు.పిల్లలను చూసుకోవడం కోసం తాను ఇంటికే పరిమితమై పోయినది.కూలి పనులకు సైతం కూడా వెళ్లలేని పరిస్థితుల్లో ఉన్నారు.జిల్లా కలెక్టర్ తక్షణం స్పందించి జిల్లా సంక్షేమ అధికారితో విచారణ చేయించి వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించాలని ఆదేశించారు.దీంతో వారికి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం రూ.50 వేల చెక్కును అందజేశారు.భవిష్యత్తులో వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని జిల్లా సంక్షేమ అధికారి పీ.లక్ష్మీరాజంను జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ ఆదేశించారు.తమ పిల్లలకు ఆర్థిక సహాయం అందించిన జిల్లా కలెక్టర్ కు కొమురవ్వ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు పురస్కారాలు

## అభినందించిన జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్

**రాజన్న సిరిసిల్ల :** సిరిసిల్ల బాలికల టీజీఎంఆర్ఎస్ జూనియర్ కళాశాల లో అద్భుత ప్రతిభ చూపిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ అభినందించారు.తంగళ్ళపల్లి మండలంలోని బాలికల టీజీఎంఆర్ఎస్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో బుష్ర కౌసర్ 1000 మార్కులకు గాను 985 మార్కులు,బైపీసీ విభాగంలో ఎం.నందిని 1000 మార్కులకు గాను 977 మార్కులు సాధించినందుకు ప్రతిభా పురస్కారం ఒక్కరికి రూ.15 వేల చొప్పున ఇద్దరికి మొత్తం రూ.30వేలు జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో అందజేసి అభినందించారు.కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి అయేషా తలత్,సంబంధిత పాఠశాలల ఇంచార్జి ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నపురెడ్డిపల్లిలో అసంపూర్తి పనుల నిర్లక్ష్యం

## డివైడర్‌లో ఇరుక్కున్న మూగజీవాలు

**అన్నపురెడ్డిపల్లి :** భద్రాద్రి జిల్లా అన్నపురెడ్డిపల్లిలో జరుగుతున్న సెంట్రల్ లైటింగ్ పనులు అస్తవ్యస్తంగా, అసంపూర్తిగా నిలిచిపోవడంతో స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ పనుల నిర్వహణలో అధికారుల నిర్లక్ష్యం పరాకాష్టకు చేరడంతో, తాజాగా సెంట్రల్ లైటింగ్ కోసం నిర్మించిన డివైడర్ కందకంలో ఒక గేదె ఇరుక్కుపోయి దయనీయ స్థితిలో ఉన్న దృశ్యం స్థానికులను కలచివేస్తోంది.?నిర్లక్ష్యానికి నిదర్శనం సెంట్రల్ లైటింగ్ కోసం తవ్విన గుంతను అలాగే వదిలేయడం వల్ల మూగజీవాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. పనులు సకాలంలో పూర్తి చేయకపోవడమే కాకుండా, కనీస భద్రతా చర్యలు కూడా చేపట్టకపోవడంపై ప్రజలు మండిపడుతున్నారు.?ప్రజాధనం వృథా – అధికారుల బాధ్యతారాహిత్యం కి?సెంట్రల్ లైటింగ్ ప్రాజెక్టు పనులు అసంపూర్తిగా నిలిచిపోవడం వల్ల గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.? ఇలాంటి ప్రమాదకరమైన పరిస్థితులు నెలకొన్నా అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.?ప్రభుత్వ ప్రాజెక్టులు ప్రజల సౌకర్యం కోసం ఉండాలి కానీ, ఇలా మూగజీవాలకు మరణశాసనంగా మారడంపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.?వెంటనే అధికారులు స్పందించి, పెండింగ్‌లో ఉన్న సెంట్రల్ లైటింగ్ పనులను పూర్తి చేయాలని, అలాగే ప్రమాదకరంగా ఉన్న గుంతలను పూడ్చివేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడిని

## సన్మానించిన గౌడ గౌడ ప్రభంజనం సేవా

## చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మంద వేణుగోపాల్ గౌడ్

కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియామకమైన గౌడ బాంధవుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ ను గౌడ ప్రభంజనం సేవా చారిటబుల్ ట్రస్ట్ గౌండ్ల ఆడబిడ్డ రేణుక ఎల్లమ్మ తల్లి గౌడ నిత్యాన్నధాన సత్రం కొండగట్టు ఫౌండర్ అండ్ చైర్మన్ మంద వేణుగోపాల్ గౌడ్, ట్రస్ట్ జాయింట్ సెక్రటరీ కోల రాజేశం గౌడ్ లు శుక్రవారం బత్తిని శ్రీనివాస్ గౌడ్ ను శాలువాతో సత్కరించి గౌడ నిత్యాన్నధాన సత్రం జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా మంద వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్థులు రాజకీయంగా ఎదగాలని అన్ని రంగాలలో ముందుండి గౌడ జాతిని అభివృద్ధి దిశగా తీసుకొని వెళ్ళాలని అన్నారు. రాజకీయ పార్టీలు ఏవైనా కాని గౌడ కులస్థులు ఐక్యంగా ఉండి గౌడ కులస్థుల సమస్యలపై పోరాడాలని కోరారు.మా గౌడ నాయకుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ ను మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా నియామకం చేసిన కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే డా మేడిపల్లి సత్యం అందుకు సహకరించిన కాంగ్రెస్ నాయకులకు కొండగట్టు గౌడ నిత్యాన్నధాన సత్రం అభివృద్ధి కమిటీ తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు..

## ఖమ్మం బాధితురాలని పరామర్శించిన హరీష్

**హైదరాబాద్ :** తెలంగాణలోని ఖమ్మం పట్టణంలో 12 ఏళ్ల బాలికపై జరిగిన అమానుష దాడి రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోంది. బాలికపై లైంగిక దాడికి యత్నించి, ఆమెను ఒక అపార్ట్‌మెంట్ మూడో అంతస్తు నుంచి కిందకు తోసేసిన ఈ ఘటనపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ ప్రమాదంలో వెన్నెముక, పక్కటెముకలు, చేతులకు తీవ్ర గాయాలైన బాధితురాలు ప్రస్తుతం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది.వివరాల్లోకి వెళితే.. జూన్ 6న ఖమ్మంలోని రాపర్తి నగర్‌లో ఈ దారుణం చోటుచేసుకుంది. అదే అపార్ట్‌మెంట్‌లో కారు డ్రైవర్‌గా పనిచేస్తున్న మహమ్మద్ గౌస్, వాచ్‌మెన్ కుమార్తె అయిన సదరు బాలికను పైఅంతస్తులోకి తీసుకెళ్లి లైంగిక దాడికి యత్నించాడు. బాలిక ప్రతిఘటిస్తూ కేకలు వేయడంతో, నిందితుడు ఆమెను భవనం పైనుంచి కిందకు తోసేశాడు. మొదట ఇది ప్రమాదవశాత్తు జరిగిన ఘటనగా భావించిన కుటుంబ సభ్యులు, బాలిక స్పృహలోకి వచ్చిన తర్వాత అసలు విషయం చెప్పడంతోగ్భ్రాంతికి గురయ్యారు.ఈ ఘటనపై ఖమ్మం పోలీసులు పోక్సో (ఖూఅూా) చట్టం కింద కేసు నమోదు చేసి, 24 గంటల్లోనే నిందితుడిని అరెస్ట్ చేశారు. ప్రస్తుతం బాలిక ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, ఆమె ఆహారం తీసుకుంటోందని నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాహుల్ దేవరాజ్ వెల్లడించారు.

**ప్రభుత్వంపై బీఆర్ఎస్ విమర్శలు**

నిమ్స్‌లో చికిత్స పొందుతున్న బాలికను బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి టి. హరీశ్ రావు పరామర్శించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, కాంగ్రెస్ పాలనలో ప్రతిరోజూ 5 నుంచి 6 పోక్సో కేసులు నమోదవుతున్నాయని ఆయన ఆరోపించారు. బాధితురాలికి ప్రభుత్వం తక్షణమే రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, మెరుగైన వైద్యాన్ని పూర్తిగా ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. నిమ్స్‌లో మందులు ఉచితంగా లభించడం లేదని, పేద కుటుంబానికి చెందిన బాధితులు వాటిని బయట కొనాల్సి వస్తోందని ఆయన విమర్శించారు.

## నేనిప్పటికీ కాంగ్రెస్ లోనే వున్నారు

**హైదరాబాద్ :** శుక్రవారం నాడు నాంపల్లి కోర్టు లో కాంగ్రెస్ నేత మీనాక్షి నటరాజన్ కేసు సంచలం సృష్టించింది. కేసులో పిర్యాదుదారు మహిళ తన వివరాలు లీక్ చేయడంపై కోర్టు ఆవరణలో ఆవేదన వ్యక్తం చేసింది. అయితే తన సమాచారాన్ని ఎవరు బయటపెట్టారో తెలియదని వాపోయింది. కొందరి వల్ల తనకు ప్రాణహాని ఉందని కోర్టు ఆవరణలో మీడియాకు వెల్లడించింది. కోర్టుకు రాకుండా అడ్డుకున్నారు.. ఆటోను వెంబడించారని సంచలన వ్యాఖ్యలు చేసింది. న్యాయం జరిగే వరకు పోరాటం ఆపను. ఇప్పటికీ తాను కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్నానని వెల్లడించింది.



# పోరాటాల భోగి

చార్మింగ్ హీరో శర్వానంద్ నటిస్తున్న పానిండియా పిరియడ్ యాక్షన్ డ్రామా 'భోగి'. సంపత్‌నంది దర్శకత్వంలో కె.కె.రాధామోహన్ నిర్మిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలున్నాయి. ఇప్పటికే ఈ సినిమా ప్రచార చిత్రాలకు మంచి స్పందన లభించిందని మేకర్స్ చెబుతున్నారు. ప్రస్తుతం కళాదర్శకుడు కిరణ్‌కుమార్ మన్నె ప్రత్యేకంగా నిర్మించిన భారీ సెట్‌లో క్లైమాక్స్ యాక్షన్ సీక్వెన్స్‌ని చిత్రీకరిస్తున్నారు. స్టంట్ కొరియోగ్రాఫర్ దిలీప్ సుబ్బరాయన్ నేతృత్వంలో తెరకెక్కిస్తున్న ఈ పోరాట సన్నివేశాలు ప్రేక్షకులకు గొప్ప థియేట్రికల్ అనుభూతిని అందిస్తాయని, శర్వానంద్ తన రిస్కీ స్టంట్లతో సరికొత్త కోణాన్ని తెరపై ఆవిష్కరించనున్నారని మేకర్స్ చెబుతున్నారు. 20రోజుల పాటు జరిగే ఈ షెడ్యూల్‌లో సినిమాకు చెందిన కీలక భాగం పూర్తి కానున్నది. 1960ల నేపథ్యంలో తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దులోని ఓ ఫిక్షనల్ విలేజ్‌లో జరిగే పీరియడ్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా రూపొందుతున్నదని, శర్వా కెరీర్‌లోనే చెప్పుకోదగ్గ సినిమాగా ఇది నిలుస్తుందని మేకర్స్ నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయాతి కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: కిశోర్‌కుమార్ ఆరోకియా, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, సమర్పణ: లక్ష్మీ రాధామోహన్, నిర్మాణం: శ్రీసత్యసాయి ఆర్ట్స్.

# సత్యదేవ్ సాహసం.. రావు బహదూర్ టీజర్ రిలీజ్



సత్యదేవ్ హీరోగా వస్తోన్న లేటేస్ట్ మూవీ రావు బహదూర్. ఈ చిత్రాన్ని దర్శకుడు వెంకటేష్ మహా తెరకెక్కిస్తున్నారు. గతంలో ఆయన డైరెక్ట్ చేసిన 'కేరాఫ్ కంచరపాలెం, ఉమామహేశ్వర ఉగ్రరూపస్య' చిత్రాలు టాలీవుడ్‌లో మంచి విజయాన్ని అందుకున్నాయి. మహేశ్‌బాబు, నమ్రాతా శిరోద్కర్ సొంత నిర్మాణ సంస్థ జీఎంబీ ఎంటైర్టైన్మెంట్స్ సమర్పణలో నిర్మిస్తున్నారు. సైకలాజికల్ థ్రిల్లర్ కాన్సెప్ట్‌తో ఈ మూవీ రానుంది. తాజాగా ఈ మూవీ టీజర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఇందులో సత్యదేవ్ రోల్ చూస్తుంటే విభిన్నంగా ఉండనుందని తెలుస్తోంది. డిఫరెంట్ లుక్స్‌లో సత్యదేవ్ అదరగొట్టేశారని అర్థమవుతోంది. ఈ ప్రాజెక్ట్‌లో సత్యదేవ్ పాత్ర సరికొత్తగా ఉండనుందని టీజర్‌తోనే స్పష్టమవుతోంది. ఈ చిత్రంలో వికాస్ ముప్పాల, దీపా థామస్, బాల పరాసర్, ఆనంద్ భారతి, ప్రణయ్ వాక, కునాల్ కౌశిక్, మాస్టర్ కిరణ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీ జూలై 3న థియేటర్లలో సందడి చేయనుంది.

## నాగ్ 'సోగ్గాడే' సీక్వెల్ వాయిదా?.. ట్రాక్‌లోకి కింగ్ 100వ చిత్రం



కింగ్ అక్కినేని నాగార్జున ప్రతిష్టాత్మక 100వ చిత్రాన్ని 2027 సంక్రాంతి బరిలో దించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. దీంతో గతంలో అన్నపూర్ణ స్టూడియోస్ ప్రకటించిన 'సోగ్గాడే చిన్ని నాయన' సీక్వెల్ ప్రస్తుతానికి పక్కకు వెళ్లినట్లు ఇండస్ట్రీ వర్గాల నుంచి సమాచారం. రా కార్తీక్ దర్శకత్వంలో క్రైమ్ అండ్ మనీ హీస్ట్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న నాగ్ 100వ సినిమా షూటింగ్ ఇప్పటికే సగానికి పైగా పూర్తయింది. ఈ ఏడాది ఆగస్టు నుంచి డిసెంబర్ వరకు 'జైలర్ 2', 'విశ్వంభర', 'స్వయంభు' వంటి భారీ పాన్-ఇండియా చిత్రాలు విడుదలకు క్యూ కట్టడంతో, వాటితో పోటీ పడకుండా నేరుగా సంక్రాంతి సీజన్‌లో రావడమే మంచిదని నాగార్జున భావిస్తున్నట్లు సమాచారం. ఈ సినిమాలో చాలా కాలం తర్వాత ఈ చిత్రంలో నాగార్జున సరసన టబు నటిస్తుండగా, దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. యంగ్ డైరెక్టర్ అయినప్పటికీ రా కార్తీక్ ఈ పీరియాడిక్ కథను, నాగార్జున విభిన్న షేడ్స్ లుక్‌ను అద్భుతంగా తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో నాగ్ లుక్ కోసం 'డీ-ఏజింగ్' టెక్నాలజీని కూడా వాడుతున్నారట. దసరా కానుకగా ఈ సినిమా ఫస్ట్ టీజర్ వచ్చే అవకాశం ఉంది.

# వెంకీమామ- అనిల్ రావిపూడి కాంబో.. బీచ్‌లో క్రేజీ అప్‌డేట్



ప్రతి సంక్రాంతికి హిట్ కొడుతున్న టాలీవుడ్ డైరెక్టర్ అనిల్ రావిపూడి. ఈ ఏడాది కూడా మనశంకరవరప్రసాద్‌గారు మూవీతో సూపర్ హిట్ అందుకున్నారు. చిరంజీవి- వెంకీతో కలిసి ఫుల్ ఎంటర్‌టైన్ చేశారు. వీరిద్దరి కాంబోలో బాగానే వర్కవుట్ అయింది. ఇద్దరు స్టార్స్‌ను తీసుకుని కామెడీ ఎంటర్‌టైనర్ తెరకెక్కించడం ఒక్క అనిల్ రావిపూడికే సాధ్యమని టాలీవుడ్ సినీ ప్రియులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతికి కూడా మరోసారి టాలీవుడ్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు. సంక్రాంతికి వస్తున్నాం అంటూ వెంకీమామతో బ్లాక్‌బస్టర్ కొట్టిన అనిల్.. మరోసారి ఎంటర్‌టైన్ చేసేందుకు వచ్చేస్తున్నారు. వెంకీతో పాటు కల్యాణ్ రామ్ కూడా ఈ సినిమాలో నటిస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీ స్క్రిప్ట్ దాదాపు రెడీ అయిపోయింది. త్వరలోనే ఈ మూవీ సెట్స్ పైకి వెళ్లనుంది. ఈ నేపథ్యంలోనే అనిల్ రావిపూడి క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. ఈ చిత్రానికి జీవీ ప్రకాశ్‌కుమార్‌ను మ్యూజిక్ డైరెక్టర్‌గా ఎంచుకున్నారు. ఈ విషయాన్ని రొటీన్‌గా కాకుండా చాలా క్రేజీగా అనౌన్స్ చేశారు. వివాహ భోజనంబు చిత్రంలోని సుత్తి వీరభద్రరావు, బ్రహ్మానందం మధ్య బీచ్‌లో జరిగే ఓ సన్నివేశాన్ని రీక్రియేట్ చేశారు. ఈ వీడియో చాలా ఫన్నీగా ఆడియన్స్‌ను అలరిస్తోంది. ఆ సినిమాలో లాగే బీచ్‌లో జీవీ ప్రకాశ్‌ను ఇసుకలో పూడ్చి మరి మ్యూజిక్ కంపోజ్ చేయించారు. ఆ తర్వాత పాటల రచయితగా అనంత శ్రీరామ్ పని చేయనున్నట్లు వెల్లడించారు. ఈ మూవీ ఇంకా సెట్స్‌పైకి వెళ్లకముందే అప్‌డేట్స్‌తో అనిల్ రావిపూడి సరికొత్తగా దూసుకెళ్తున్నారు. దీంతో వెంకీ మామ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు.



# ప్రియదర్శి హీరోగా సుకుమార్, బన్నీవాస్ సినిమా

టాలీవుడ్‌లో ఇంట్రెస్టింగ్ కాంబో రెడీ అవుతున్నది. పానిండియా దర్శకుడు సుకుమార్, ప్రముఖ యువ నిర్మాత బన్నీ వాస్ కలిసి ప్రియదర్శి హీరోగా ఓ చిత్రాన్ని నిర్మించబోతున్నారు. బన్నీ వాస్ వర్క్స్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి దర్శకుడెవరు? ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణులు ఎవరు? అనే విషయాలు త్వరలో మేకర్స్ వెల్లడించనున్నారు. క్రేజీ కాంబినేషన్‌లో రానున్న ఈ కొత్త సినిమా.. సినీ వర్గాల్లో ప్రస్తుతం చర్చనీయాంశమైంది.

# గ్రామీణ కథతో డైరెక్షన్

హీరో కిరణ్ అబ్బవరం దర్శకుడిగా మెగాఫోన్ పట్టారు. ఆయన హీరోగా నటిస్తూ, దర్శకత్వం వహిస్తున్న కొత్త సినిమా చిత్రీకరణ శుక్రవారం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. దేవిక భట్ హీరోయిన్‌గా నటించనున్న ఈ చిత్రంలో శరత్‌కుమార్, సాయికుమార్ ప్రధాన పాత్రల్లో నటించనున్నారు. ఓవర్సీస్ డిస్ట్రిబ్యూటర్ సుధాకర్ చాగంటి ఈ సినిమాను నిర్మిస్తుండగా సురేష్ ఎర్ర సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ప్రీ లుక్ తరహాలో శుక్రవారం ఈ సినిమా కొత్త పోస్టర్‌ను రిలీజ్ చేశారు. 'ఏక్ దమ్ బిందాస్ పకానే వాలే' అన్నది ఈ సినిమా ట్యాగ్‌లైన్. "దర్శకుడిగా పూర్తి స్థాయి కమర్షియల్ ఎంటర్‌టైనర్ కథను సిద్ధం చేశారు కిరణ్ అబ్బవరం. ఈ చిత్రానికి కిరణ్ కథారచయితగా, హీరోగా, స్క్రీన్ ప్లే రైటర్‌గా, దర్శకుడిగా చేస్తున్నారు. యూత్‌ను, కుటుంబ ప్రేక్షకులను మెప్పించే ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా ఉంటుంది" అని యూనిట్ పేర్కొంది. ఈ సినిమాకు సంగీతం: భీమ్స్ సిసిరోలియో, కెమెరా: విశ్వాస్ డేనియల్.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com